# విశ్వంవాయిస్

ఆవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS



DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం



DOWNLOAD

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 219 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 30 మార్చి 2024 పేజీలు : 12 వెల: 2/-




# జనంతో జగన్

## కొనసాగుతోన్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర..
## కూటమి పేరుతో కుట్రలు.. మోసగాళ్లను నమ్మొద్దు : సీఎం జగన్

**కర్నూలు, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఈ సభ ఎమ్మిగనూరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బిందువు బిందువు చేరి సింధువు అయినట్లు ఇక్కడ జన సంద్రం కనిపిస్తోందన్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్ర చేపట్టిన సీఎం జగన్.. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బహిరంగ సభలో ప్రసంగిస్తూ.. మీ బిడ్డను ఆశీర్వదించడం కోసం మీరంతా రావడం పూర్వజన్మసుకృతం.. అవ్వాతాతలందరికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

పేదలంతా ఒక వైపు,పెత్తందారులు మరో వైపు

"మే 13న కురుక్షేత్ర యుద్ధం జరుగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పొత్తులను, జిత్తులను, ఈ మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు

వివరాలు 2లో..





# ఐదు హామీలను ప్రకటించిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ : విశ్వం వాయిస్ న్యూస్ :**
'నారీ న్యాయ్'లో భాగంగా మహిళలకు ఐదు హామీలను కాంగ్రెస్ శుక్రవారం ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే .. ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు కేటాయిస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. శక్తివంతమైన మహిళలు భారత భవితవ్యాన్ని మారుస్తారని ఉద్ఘాటించారు. ఇప్పటికీ ముగ్గురిలో కేవలం ఒక్క మహిళ మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని, పది ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక్క మహిళ మాత్రమే ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. భారత్‌లో మహిళా జనాభా 50 శాతం కాదా, సెకండరీ, ఉన్నత విద్యల్లో మహిళల వాటా 50 శాతం లేదా.. మరి వ్యవస్థలో వారి భాగస్వామ్యం ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. మహిళలు ' సగం జనాభా అయినా పూర్తి హక్కులు' ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటోందని అన్నారు. దేశాన్ని నడిపించే ప్రభుత్వంలో మహిళలకు సమాన సహకారం ఉన్నప్పుడే మహిళల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోగలమని తమ పార్టీ విశ్వసిస్తోందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో హిందీలో ట్వీట్ చేశారు. అందుకే అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు సగం వాటా కేటాయిస్తామని

వివరాలు 2లో..

# నేటి నుంచి ప్రజల్లోకి పవన్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**



జనసేన అధినేత పవన్ కల్యాణ్ శనివారం నుంచి ప్రజల్లోకి వెళ్లనున్నారు. తాను పోటీ చేస్తున్న పిఠాపురం నుంచి ఎన్నికల ప్రచార శంఖారావాన్ని ఆయన పూరించనున్నారు. ఇక్కడి నుంచి ప్రారంభించి మొత్తం 10 నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. వారాహి విజయభేరి పేరుతో శనివారం చేబ్రోలులో భారీ బహిరంగ సభ చేపట్టనున్నారు. అలాగే ఏప్రిల్ 3న, తెనాలి, 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ, 9న పిఠాపురం, 10న రాజోలు, 11న గన్నవరం,12న రాజానగరంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభల్లో పవన్ కల్యాణ్ ప్రసంగించనున్నారు. దీంతో ప్రభుత్వంపై పవన్ కల్యాణ్ ఏం విమర్శలు చేస్తారోననే ఉత్కంఠ అధికార పార్టీ నేతల్లో ఉంది. కాగా బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేయబోతున్నాయి. మే 13న సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు చేస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు

వివరాలు 2లో..

# కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన సి.ఈ.వో ముఖేష్ కుమార్ మీనా



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ దినపత్రిక:**
శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పర్యటన లో భాగంగా స్థానిక నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ నియోజక వర్గాల కౌంటింగ్ కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ పరిశీలించి తగిన సూచనలు చెయ్యడం జరిగిందనీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఈ సందర్భంగా సి.ఈ.వో ముఖేశ్ కుమార్ మీనా సూచనలు చేస్తూ,ఈ వి ఎమ్,ఇతర అనుబంధ

వివరాలు 2లో..

# జగన్ పని దొంగ.. దోపిడీదారుడు...

**బనగానపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :**
తమది విజన్.. జగన్‌ది పాయిజన్ అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఆయన పనిదొంగ, దోపిడీదారుడని వ్యాఖ్యానించారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన 'ప్రజాగళం' ప్రచారయాత్రలో చంద్రబాబు మాట్లాడారు. భావితరాల భవిష్యత్తు కోసమే భాజపా, జనసేనతో పొత్తు పెట్టుకున్నట్లు చెప్పారు. "మొన్నటివరకు పరదాల చాటున జగన్ తిరిగారు. ఇప్పుడు జనాల్లోకి వస్తే వారు పారిపోతున్నారు. వివేకా హత్య కేసులో చెల్లిని



జైలుకు పంపాలని చూస్తున్నారు. ఎన్నికల్లో సానుభూతి కోసం గతంలో

వివరాలు 2లో..

# పవన్ కల్యాణ్ ఓడిపోవడం ఖాయం

## ముద్రగడ పద్మనాభం



**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ముద్రగడ పద్మనాభం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికలంటే సినిమాలు కాదని... ఆవేశంగా ప్రసంగాలు చేసినంత మాత్రాన ఓట్లు పడవని అన్నారు. రాజకీయాల్లో వపన్ కంటే చిరంజీవే బెటర్ అని చెప్పారు. పవన్ జైలుకెళ్లి చంద్రబాబును కలిసిన తర్వాతే ఆయన గ్రాఫ్ పెరిగిందని తాను చెప్పానని... దీంతో చంద్రబాబు తనపై కోపం పెంచుకున్నారని అన్నారు. పవన్ తన ఇంటికి రావాలన్నా చంద్రబాబు అనుమతి కావాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు

వివరాలు 2లో..

# 9 అసెంబ్లీ, 4 పార్లమెంట్ స్థానాలకు తెదేపా అభ్యర్థులు వీళ్లే..

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
అభ్యర్థుల తుది జాబితాను తెదేపా ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 9 అసెంబ్లీ, 4 పార్లమెంట్ స్థానాలను వెల్లడించింది. సందిగ్ధంలో ఉన్న చీపురుపల్లి, భీమిలి సహా మిగిలిన స్థానాలకూ అభ్యర్థులను ఖరారు చేసింది. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భీమిలి నుంచి పోటీ చేయనున్నారు. చీపురుపల్లికి ఆయన పేరు పరిశీలించినా.. చివరికి గతంలో పోటీ చేసిన భీమిలినే కేటాయించారు. కదిరి స్థానంలో అభ్యర్థిని తెదేపా మార్చింది. అక్కడ కందికుంట యశోద పేరును తొలుత ప్రకటించగా.. ఇప్పుడు ఆ స్థానంలో ఆమె భర్త, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌కు టికెట్ ఇచ్చింది.

సీనియర్ నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు, కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల స్థానాన్ని ఆశించారు. పొత్తులో భాగంగా ఆ సీటు భాజపాకు కేటాయించారు. దీంతో ఆ ఇద్దరు నేతలకు వేరే చోట అవకాశం కల్పించింది. చీపురుపల్లి అభ్యర్థిగా కళా వెంకట్రావు, విజయనగరం లోక్‌సభకు కలిశెట్టి అప్పలనాయుడును ఆ పార్టీ బరిలో నిలిపింది.

**అసెంబ్లీ అభ్యర్థులు**

చీపురుపల్లి- కళా వెంకట్రావు
భీమిలి- గంటా శ్రీనివాసరావు



పాడేరు- కె. వెంకటరమేశ్ నాయుడు
దర్శి- గొట్టిపాటి లక్ష్మి
రాజంపేట- సుగవాసి సుబ్రహ్మణ్యం
ఆలూరు- వీరభద్ర గౌడ్
గుంతకల్లు- గుమ్మనూరు జయరామ్
అనంతపురం అర్బన్- దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్
కదిరి- కందికుంట వెంకట ప్రసాద్

**పార్లమెంట్ అభ్యర్థులు**

విజయనగరం- కలిశెట్టి అప్పలనాయుడు
ఒంగోలు- మాగుంట శ్రీనివాసులురెడ్డి
అనంతపురం- అంబికా లక్ష్మీనారాయణ
కడప- భూపేష్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు మళ్లీ షాక్.. రూ.1800 కోట్ల పన్ను నోటీసులు

**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పార్టీకి ఐటీ విభాగం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత వివేక్ తంఖా శుక్రవారం వెల్లడించారు. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1823 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. తమపై ఐటీ విభాగం ప్రక్రియను నిలిపివేయాలంటూ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఎలాంటి మదింపు ఉత్తర్వులు, పత్రాలు లేకుండానే గురువారం తాజా నోటీసులిచ్చినట్లు వివేక్ తంఖా ఆరోపించారు. ఇది అహేతుక, అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులకు



గురిచేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దీన్ని తాము చట్టపరంగా సవాల్ చేస్తామని పేర్కొన్నారు.

**కేజ్రీవాల్ పాస్‌వర్డులు చెప్పలేదు**

2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన

వివరాలు 2లో..

# మేమంతా సిద్ధం

## 4వ రోజు శనివారం (మార్చి 30) షెడ్యూల్ :




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ యాత్రలో భాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉదయం 9 గంటలకు పత్తికొండలోని రాత్రి బస చేసిన ప్రాంతం దగ్గర నుంచి బయలుదేరరుతారు.రాతన మీదుగా తుగ్గలి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జొన్నగిరి, గుత్తి మీదుగా ప్రయాణించి గుత్తి శివారులో భోజనవిరామం తీసుకుంటారు. సాయంత్రం 3 గంటలకు బయలుదేరి పామిడి, కల్లూరు, అనంతపురం బైపాస్, రాప్తాడు బైపాస్ , ఆకుతోటపల్లి , సంజీవపురం శివారు వరకు బస్ యాత్ర కొనసాగుతుంది. సంజీవపురం శివారులో రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

# ఐదు హామీలను ప్రకటించిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)
అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీల్లోనూ మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేస్తామని ప్రకటించారు. ఆర్థిక భద్రత, సుస్థిరమైన భవిష్యత్తు, ఆత్మగౌరవం కలిగిన మహిళలు వ్యవస్థను బలోపేతం చేస్తారని అన్నారు. 50 శాతం ప్రభుత్వ పదవుల్లో మహిళలు ఉంటే దేశంలోని ప్రతి మహిళకు బలాన్ని ఇస్తుందని, శక్తివంతమైన మహిళలు భారతదేశ భవితవ్యాన్ని మారుస్తారని అన్నారు. 'నారీ న్యాయ్ ' లో భాగంగా మహిళలకు ఐదు హామీలను ప్రకటించారు. భారతదేశంలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ప్రత్యక్ష నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది. పార్టీ అధికారంలోకి వస్తే.. కేంద్ర ప్రభుత్వ పదవులకు వచ్చే కొత్త రిక్రూట్‌మెంట్‌లలో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేస్తామని ప్రకటించారు. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది. మహిళలకు చట్టంపై అవగాహన కల్పించేందుకు, హక్కుల అమలులో సహాయం అందించేందుకు ప్రతి గ్రామ పంచాయితీలోనూ అధికార మైత్రిని నియమిస్తామని హామీ ఇచ్చింది. 'సావిత్రిభాయి పూలే హాస్టల్స్'ను ఏర్పాటు చేస్తామని, దీని కింద దేశంలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వ రెట్టింపు చేస్తుందని, ప్రతిజిల్లాలో కనీసం ఒక హాస్టల్ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# నేటి నుంచి ప్రజల్లోకి పవన్

(మొదటిపేజీ తరువాయి)
ఏర్పాటు చేస్తూ వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు వేసేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా పవన్ కల్యాణ్ సైతం శనివారం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# పవన్ కల్యాణ్ ఓడిపోవడం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)
నిర్మాణం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, ఏపీకి ప్రత్యేకహోదా తదితర అంశాలపై బీజేపీలో చేరేందుకు తాను సిద్ధమని ఆ పార్టీ నేతలకు తాను చెప్పానని.. అయితే వారి నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో తాను వైసీపీలో చేరానని తెలిపారు. జగన్ ఆలోచనలు బాగుండబట్టే తాను వైసీపీలో చేరానని చెప్పారు. బలమైన అభ్యర్థులకే జగన్ టికెట్లు ఇచ్చారని తెలిపారు. మరో 30 ఏళ్లు జగనే అధికారంలో ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై కాపు రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి ఉద్యమాలు చేయబోనని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌కు మళ్లీ షాక్..

## రూ.1800 కోట్ల పన్ను నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)
పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటీ అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా ఇవే కారణాలతో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ పునఃపరిశీలనకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

# మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ను బీజేపీలోకి ఆహ్వానించిన పురంధేశ్వరి

## పార్టీ కండువా వేసి సాదర స్వాగతం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** వైసీపీకి రాజీనామా చేసి భారతీయజనతాపార్టీలో చేరిన మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో పార్టీ ఏపీ ఎన్నికల సహ ఇన్చార్జి సిద్ధార్థనాథ్ సింగ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,సాగి విశ్వనాథ రాజు, ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మినారాయణ, రేలంగి శ్రీదేవి, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు తదితరుల సమక్షంలో మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ను పురంధేశ్వరి పార్టీలోకి ఆహ్వానించారు.

# జనంతో జగన్

(మొదటిపేజీ తరువాయి)
నేను సిద్ధం. సిద్ధమంటూ లేచే ప్రతి చేయి, ప్రతి గుండె ఐదేళ్లుగా మంచి జరిగిందని, మా ప్రభుత్వ బడులు బాగుపడ్డాయని ప్రతి గుండె చెబుతోంది. జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు మీరంతా సిద్ధమా?. పెత్తందార్లను ఓడించేందుకు నేను సిద్ధం.. మీరంతా సిద్ధమా?. 58 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మనం చేసిన మంచి కొనసాగాలని ప్రతి గుండె కోరుకుంటోంది. పేదలంతా ఒక వైపు,పెత్తందారులు మరో వైపు. పేదల వ్యతిరేకులను ఓడించండి.. మీ బిడ్డను గెలిపించండి" అంటూ సీఎం జగన్ పిలుపునిచ్చారు.

**విద్యారంగాన్ని విస్మరించిన టీడీపీకి ఓటు వేస్తారా?**

"విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేషన్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మ ఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం. పిల్లల చదువు గురించి గతంలో ఏ పాలకులు పట్టించుకోలేదు. పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదువుకోవాలి. విద్యారంగాన్ని విస్మరించిన టీడీపీకి ఓటు వేస్తారా?. ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నాం. మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు. కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి**

"మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి. పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో ఏపీ ఒక్కటే. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. ఇంత మంచిచేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నా. చంద్రబాబు హయాంలో ఒక్క రూపాయి అయినా వేశారా?. ప్రతిపక్షాలు మోసాలను నమ్ముకున్నాయి. చేసిన మంచిని మాత్రమే మేం నమ్ముకున్నాం" అని సీఎం జగన్ చెప్పారు.

**చంద్రబాబు పేరు చేప్తే వెన్నుపోట్లు.. మోసాలు..**

"ఇంగ్లీష్ మీడియం వద్దని అడ్డుకున్నవారికి బుద్ధి చెప్పండి. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే అడ్డుకున్నవారికి బుద్ధి చెప్పండి. ఎస్సీలను అవమానించినవారికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేయండి. బీసీల తోకలు కత్తిరిస్తామన్నవారికి తోకలు కత్తిరించండి. మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తున్నవారికి బుద్ధి చెప్పండి. ఇప్పుడు కూడా దత్తపుత్రుడిని, ఢిల్లీ నుంచి మోదీని తెచ్చుకున్నాడు. చంద్రబాబు పేరు చేప్తే వెన్నుపోట్లు.. మోసాలే గుర్తుకొస్తాయి. మళ్లీ మోసం చేసేందుకు బాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు" అంటూ సీఎం దుయ్యబట్టారు.

**ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి**

"2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా?. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా?. ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు.. ఇచ్చాడా?. అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇస్తానన్నాడు ఇచ్చాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా?. ఇంత మోసం చేసిన బాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ వస్తున్నాడు. ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**వీరాంజనేయులు చదివింది.. చంద్రబాబు కంటే పెద్ద చదువు**

"మేం టిప్పర్ డ్రైవర్‌కు టికెట్ ఇచ్చామని చంద్రబాబు హేళన చేశాడు. మాది పేదవాళ్ల పార్టీ.. అందుకే టిప్పర్ డ్రైవర్‌కు టికెట్ ఇచ్చాం. వీరాంజనేయులు చదివింది.. చంద్రబాబు కంటే పెద్ద చదువు. వీరాంజనేయులు ఎంఏ ఎకనామిక్స్ చదివాడు. బీఈడీ కూడా చేశాడు. బాబు హయాంలో ఉద్యోగం దొరక్క టిప్పర్ డ్రైవర్ అయ్యాడు. పేదవాడైన వీరాంజనేయులు ఎదగాలనే టికెట్ ఇచ్చాం" అని సీఎం చెప్పారు.

# హలో వైసిపి .. బై బై జనసేన పితాని

**జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా**

**నేడు జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకుంటున్న పితాని వర్గీయులు**

**శెట్టి బలిజల సామాజిక వర్గాన్ని చిన్నచూపు చూశారని ఆవేదన**

**జనసేన పార్టీ కాపులు పార్టీ అని మరొకసారి రుజువు చేశారని ఎద్దేవా చేసిన బాలకృష్ణ**



**ముమ్మిడివరం నియోజకవర్గ విశ్వం వాయిస్ న్యూస్**
పొత్తులలో భాగంగా ముమ్మిడివరం అసెంబ్లీ సీటును తెలుగుదేశం పార్టీకి కేటాయించడంతో జనసేన పార్టీ ముమ్మిడివరం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు శుక్రవారం నాడు తన పార్టీ కార్యాలయం వద్ద పితాని వర్గీలతో ఆత్మీయ సమయాన్ని ఏర్పాటు చేశారు అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పితాని బాలకృష్ణ మాట్లాడుతూ నేను ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీలు ఎస్సీలే వచ్చారని ఇంత కాలం నా అనుకున్న కాపులు సోదరులువెవరు రాలేదని జనసేన పార్టీ కాపులు పార్టీ అని నిజం చేశారని ఎద్దేవా చేశారు అప్పట్లో జగన్మోహన్ రెడ్డి నన్ను పిలిచి న్యాయం చేస్తానని చెప్పారు కానీ నేను ప్రజల నుండి ఎన్నిక కావాలని జగన్మోహన్ రెడ్డి నీ సున్నితంగా తిరస్కరించాను కోట్ల రూపాయల ఆస్తిని అమ్ముకుని ప్రజల కష్టాలు తీర్చాలని పాటుపడ్డాను కాపులు ఎవరు నాకు ఆర్థికంగా సహాయం చేయలేదు. పవన్ కళ్యాణ్ ను నాకు టికెట్ ఇవ్వమని కాపులు అడగలేదు నాకు ఎస్సీ బీసీ మత్స్యకారులు నా సామాజిక వర్గం శెట్టిబలిజలు మాత్రమే అండగా ఉన్నారు పవన్ కళ్యాణ్ దేవుడని నమ్మాను కానీ నా సామాజిక వర్గం శెట్టిబలిజలకు ఎక్కడా ఒక్క సీటు కూడా ఇవ్వలేదు నాదెండ్ల మనోహర్ అనే వ్యక్తి వల్లే జనసేన పార్టీ నాశనం అవుతుందని పవన్ కళ్యాణ్ నాదెండ్ల ఇద్దరు డబ్బులు కి పార్టీ టికెట్లు అమ్ముకున్నారని కష్టపడ్డ ఎవరికీ టికెట్ జనసేన పార్టీ అధ్యక్షుడు ఇవ్వలేదని ముష్టి వేసిన చంద్రబాబు నాయుడు మాట పవన్ కళ్యాణ్ విన్నారని నా కార్యకర్తల నిర్ణయమే నా నిర్ణయం అని నేను తీసుకున్న నిర్ణయానికి నా కార్యకర్తలు అంగీకారం లభించింది కాబట్టి నా నిర్ణయం ప్రకటిస్తున్నానని రేపు వైయస్సార్ సిపి పార్టీ అధినాయకుడు జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో వైసిపిపార్టీ కండువాలు వేసుకుంటానని వెల్లడించారు అలాగే కాకినాడ మాజీ మేయర్ పులసపల్లి సరోజ మీడియాతో మాట్లాడుతూ జనసేన మాజీ నాయకురాలు సరోజ తెనాలిలో నాదెండ్ల మనోహర్ తో పాటు జనసేన అభ్యర్థులను ఓడించేందుకు శెట్టిబలిజ నాయకులు నడుపు బిగించాలని నాదెండ్ల మనోహర్ చంద్రబాబు కోవర్ట్ అని పితాని బాలకృష్ణకు అన్యాయం జరిగిందని జనసేన పార్టీలో కష్టపడే వారికి సీట్లు కేటాయించలేదని సరోజ అన్నారు

# కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన సి.ఈ.వో ముఖేష్ కుమార్ మీనా

(మొదటిపేజీ తరువాయి)
యూనిట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత తో పాటు,ఇతర రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ముందుస్తు ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచీ ఓటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత నియోజక వర్గాలు నుంచీ నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకొని రావడం జరుగుతుందనీ అన్నారు. రిసెప్షన్ కేంద్రం వద్ద ఈ వి ఎమ్ లకు స్వీకరించిన అనంతరము ఒక నిర్దిష్టమైన రూట్ లో ఆయా నియోజక వర్గాల కి చెందిన స్ట్రాంగ్ రూమ్ కి తరలించాల్సి ఉంటుందనీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లాలో చేపట్టినా కార్యాచరణ ప్రణాళికలు,రూట్ మ్యాప్ పై సమగ్ర సమాచారం సి ఈ వో ముఖేష్ కుమార్ మీనా కు వివరించడం జరిగింది.ప్రతీ నియోజక వర్గం నుంచి ఈ వి ఎమ్ లు,ఇతర అనుబంధ యూనిట్స్ నన్నయ్య యూనివర్సిటీ కి తీసుకొని రావడం,వాటికి ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఆయా నియోజక వర్గ స్ట్రాంగ్ రూమ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్స్ రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూం వరకు తీసుకుని వొచ్చే సిబ్బందిని ప్రత్యేక డ్రెస్ కలర్ కోడ్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. సి ఈ వో వారు సూచించిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని మాధవీలత తెలియ చేశారు ఎస్పి పి. జగదీష్ పోలీసు పరంగా అన్ని విధాల భద్రతా చర్యలు తీసుకోవడం, జిల్లా ఎన్నికల అధికారి తో సమన్వయం చేసుకోవడం జరుగుతోందనీ తెలిపారు.కలెక్టర్ మాధవీలత, ఎస్పీ పి. జగదీష్, రాజమండ్రీ రూరల్ ఆర్వో జె సి - ఎన్. తేజ్ భరత్,కొవ్వూరు ఆర్వో ,సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్,సహయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ , రాజానగరం ఆర్వో,ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి,గోపాలపురం ఆర్వో - కె ఎల్ శివజ్యోతి,నిడదవోలు ఆర్వో - ఆర్



వి రమణా నాయక్,ఎమ్. మాధురీ , కే ఆర్ ఆర్ సి,ఎస్.డి.సి. ఆర్. కృష్ణా నాయక్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భాను ప్రకాష్, రెవెన్యూ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండలో ఘనంగా టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం- బొడ్డు.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి,, తెదేపా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలలో రాజకీయ చైతన్య కల్పించి, వారికి పార్టీలో సముచిత స్థానం ఇచ్చిందన్నారు. కూడు గూడు గుడ్డ నినాదంతో కిలో రెండు రూపాయలు బియ్యం, జనతా వస్త్రాలు, నిరుపేదలకు గృహాలు, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు వంటి పథకాలతో పార్టీ నేటికీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పని దొంగ.. దోపిడీదారుడు

(మొదటిపేజీ తరువాయి)
కోడికత్తి డ్రామా ఆడారు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ నుంచి డబ్బులన్నీ కంటెయినర్‌లో తరలిపోతున్నాయి. మద్యం, ఇసుకలో మెక్కిన డబ్బుతో ఓట్లు కొనాలని అనుకుంటున్నారు. ఎవరో కట్టిన దానికి జగన్ రిబ్బన్ కటింగ్ చేస్తారు. మూడు రాజధానులు చేశానని ఆయన చెబుతున్నారు.. కర్నూలు న్యాయ రాజధాని అయిందా? వైకాపా పాలనలో అన్ని వర్గాలూ నష్టపోయాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది జగన్ 102 ప్రాజెక్టులను రద్దు చేశారు. నేను రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులను పరుగెత్తించా. వైకాపా ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ.2 వేల కోట్లు మాత్రమే. జాబ్ క్యాలెండర్ అంటూ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను నిలువునా ముంచారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. జగన్.. రాయలసీమ ద్రోహి. ఇక్కడి బిడ్డగా చెబుతున్నా నన్ను నమ్మండి. మిమ్మల్ని అన్నివిధాలా పైకి తీసుకొచ్చే బాధ్యత నాది. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి మీకు పంచుతా. జగన్ మాదిరిగా రూ.10 ఇచ్చి రూ.100 దోచుకోను.

**వాలంటీర్ వ్యవస్థను తొలగించను**

ఆడబిడ్డ సంక్షేమ నిధి కింద ఒక్కొక్కరికి నెలకు రూ.1500 ఇస్తాం. తెదేపా హయాంలో 12 డీఎస్సీలు పెడితే.. జగన్ ఒక్క డీఎస్సీ పెట్టలేదు. ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా? తెదేపా కూటమి అధికారంలో వచ్చాక రూ.4 వేల పింఛన్‌కు శ్రీకారం చుడతాం. వాలంటీర్ వ్యవస్థను నేను తొలగించను. వారిలో విద్యావంతులకు రూ.5 వేల కంటే ఎక్కువ ఇచ్చే మార్గం చూపిస్తా. తప్పుడు కేసులు పెట్టిన వాళ్లకు చక్రవడ్డీతో సహా రుణం తీర్చేస్తాం." అని చంద్రబాబు అన్నారు.

# బీసీల కోసం ప్రత్యేక చట్టం ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సత్యానందరావు,హరీష్





**కొత్తపేట మార్చి 29. విశ్వం వాయిస్ న్యూస్.** కొత్తపేట మండలం ఖండ్రిగ గ్రామంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ బీసీల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడంతో ఆ వర్గాల వారికి అండగా నిలబడతామని తెలిపారు.బీసీలకు 50 సంవత్సరాలకే 4 వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే జగన్ పాలనలో నష్టపోయిన ప్రజలందరినీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆదుకుంటామని సత్యానందరావు అన్నారు. హరీష్ మాట్లాడుతూ కొత్తపేట అభివృద్ధికి తాను సాయశక్తులా కృషి చేస్తానని తనను, సత్యనందరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల మరియు ఖండ్రిగ గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులకు సమన్యాయం చేస్తా...

## టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల .!






**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన విజయానికి కృషిచేస్తున్న జనసైనికులకు సమన్యాయం చేస్తానని అమలాపురం టిడిపి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ భవనం నందు ఏర్పాటు చేసిన అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ కలయికలో ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి పొత్తు ధర్మంలో భాగంగా టీడీపీ తరపున తనకు టికెట్ ప్రకటించగానే జనసైనికులు, బీజేపీ శ్రేణులు తనకు మద్దతు ప్రకటించి హర్షం వ్యక్తం చేయడం తనకెంతో సంతోషం కలిగించిందని ఆనందరావు వెల్లడించారు.కూటమి అధికారం చేపట్టిన వెంటనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి ప్రపంచ పటంలో అమలాపురానికి ప్రత్యేకస్థానం కల్పిస్తానని పేర్కొన్నారు. జనసైనికులు మాట్లాడుతూ..పొత్తుధర్మం ప్రకారం ఆనందరావు విజయానికి సమిష్టి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## మీడియా స్వేచ్ఛకు విఘాతం

ఒక సమాచారం ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందా? లేక ఆ సమాచారాన్ని వెల్లడించే హక్కును నిషేధించటం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానాన్ని వివేకంతో, విచక్షణతో బేరీజు వేసిన తరువాతనే మీడియాపై చర్యలకు పూనుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం గత వారం బ్లూమ్‌బెర్గ్ వెర్సస్ జీ ఎంటర్‌టైన్‌మెంట్స్ కేసులో వ్యాఖ్యానించింది. మన రాజ్యాంగంలోని 19 (1) అధికరణం కల్పించిన భావ ప్రకటన, వాక్ స్వాతంత్య్ర హక్కును పరిరక్షించటానికే ప్రప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రత్యేకించి ట్రయిల్ కోర్టులకు సూచించింది. మీడియాపై కత్తి కట్టి వ్యవహరిస్తూ, పత్రికాస్వేచ్ఛను కర్కశంగా అణచివేస్తున్న పాలకుల ఏలుబడిలో సుప్రీంకోర్టు ఈ తరహా వ్యాఖ్యలు చేయడం హర్షణీయం. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సేకరించటం, ప్రచురించటం, ప్రసారం చేయడం మీడియా బాధ్యత. ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలక్కుండా ఎక్కడ, ఏం జరుగుతుందో తెలుసుకోవడం ప్రజల హక్కు. పౌరులకు ఉన్న సమాచార హక్కును, దానిని నెరవేర్చేందుకు దోహదపడే మీడియా స్వేచ్ఛను తగిన విధంగా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ, పాలక యంత్రాంగాలది. పాలనలో పారదర్శకత, ప్రవర్తనలో ప్రజా విధేయత ఉన్న పాలక పక్షాల నుంచి దాపరికం లేని సమాచారాన్ని ఆశించవచ్చు. కానీ, అందుకు భిన్నంగా వ్యవహరించే ప్రభుత్వాల నుంచి, నిజాలను మాట్లాడితే సహించలేని పాలకుల నుంచి సహకారాన్ని కాక, పచ్చి నిరంకుశ ధోరణులను ఎదుర్కోవల్సి వస్తోంది.

తాజాగా ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుపై ఆ పార్టీ మద్దతుదారుల నిరసనను కవర్ చేస్తున్న జర్నలిస్టులపై పోలీసులు విరుచుకుపడ్డ తీరు తీవ్ర అభ్యంతరకరం. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను బలహీనపర్చటమే ధ్యేయంగా పెట్టుకున్న బిజెపి రకరకాల రూపాల్లో నిర్బంధ చర్యలకు దిగుతోంది. ఇందుకోసం ఇడి, సిబిఐ, ఐటి తదితర అంగాలను వినియోగిస్తున్న తీరు దేశ ప్రజలను విస్మయపరుస్తూనే ఉంది. ఇలాంటి ఘటనలపై నిరసనలను సైతం నియంత్రించాలనుకోవడం, వాటిని నివేదించే జర్నలిస్టులపైనా అమానుషంగా దాడులకు తెగబడడం దారుణం. తమకు వ్యతిరేకంగా ఒక్క గొంతూ వినిపించకూడదనుకోవడం, బలవంతాన నొక్కేయాలనుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం..

మోడీ ప్రభుత్వ హయాంలో మన దేశంలో పత్రికాస్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ దారుణాతిదారుణంగా హరించుకుపోయాయి. కోట్ల రూపాయల పెట్టుబడులతో నడిచే ప్రధాన మీడియాపై బిజెపి గట్టి నియంత్రణ సాధించింది. దాని ఏలుబడిలో ఎన్ని విధానపరమైన వైఫల్యాలు జరిగినా, ఎన్ని వ్యూహాత్మక విద్వేషాలు రగిలినా %ొా% మీడియా నుంచి తందానతాన చందాన పొగడ్తలను, సమర్థింపులను మాత్రమే కోరుకుంటోంది. కొద్దిపాటి ప్రజాపక్ష మీడియా సంస్థలూ, కొంతమంది జనహిత జర్నలిస్టులూ బిజెపి వైఫల్యాలను, దుర్మార్గాలను గొంతెత్తి చెప్పబోతే దారుణమైన అణచివేతకు, వేధింపులకూ బరితెగిస్తోంది. హత్రాస్ ఘోరాన్ని కవర్ చేయటానికి వెళ్లబోతుంటే జర్నలిస్టు కప్పన్‌ను దారిలోనే అరెస్టు చేసి, ఉపా కేసు బనాయించి రెండేళ్ల పాటు జైల్లో ఉంచింది. అన్నదాతల ఆందోళనకు మద్దతుగా మాట్లాడిందని సామాజిక కార్యకర్త దిశారవిని తీవ్రంగా వేధించింది. రైతు ఉద్యమ వార్తలను రాసినందుకు న్యూస్‌క్లిక్ సంపాదకుడు పుర్కాయస్త తదితరులపై దేశద్రోహ కేసులు బనాయించి, జైల్లో పెట్టింది. ప్రజల పక్షాన రాసిన, మాట్లాడిన అనేకమంది జర్నలిస్టులను, సామాజిక కార్యకర్తలను వెంటాడి వేధించటం, దాడులు చేయించటం, తీవ్రమైన కేసులు మోపటం వంటి కక్షపూరిత చర్యలతో భయోత్పాతం సృష్టించటం ఒక విధానంగా కొనసాగిస్తోంది. ఈ కుట్రపూరిత ఆచరణ వల్లనే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే మనదేశం పత్రికాస్వేచ్ఛలో ప్రపంచంలో 161వ స్థానానికి దిగజారిపోయింది! భావ ప్రకటన, పత్రికాస్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు. దానిని కఠినంగా తొక్కిపెట్టాలనుకోవడం నియంతృత్వానికి దారి తీస్తుంది. హిట్లర్ తదితర నియంతలు ఇలాంటి అణచివేత చర్యలకే పాల్పడి, చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. బిజెపి పాలకులు కూడా ఆ దిశగానే పరుగులు పెడుతున్నారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# హెల్త్ వాయిస్

## వేసవిలో మట్టి కుండలో నీరు తాగడం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటంటే?

సమ్మర్ వచ్చిందంటే చాలు చాలా మంది ఫ్రిజ్‌లో వాటర్ తాగడానికి ఎక్కువ ఆసక్తి చూపుతుంటారు. చాలా చల్లగా వాటర్ తాగుతూ అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటారు. అయితే వేసవిలో ఫ్రిజ్‌లోని వాటర్ కంటే, మట్టికుండలోని నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది అంటున్నారు నిపుణులు. ఒకప్పుడు పల్లెల్లో ఎక్కడ చూసినా ఇంటి ఇంటికి ఓ కుండ ఉండేది. కానీ ఇప్పుడు ఇంటికొక ఫ్రిజ్ ఉంటుంది. అయితే ఫ్రిజ్ కొనుగోలు చేసే స్తోమత లేని వారు మాత్రం ఇప్పటికీ మట్టి కుండలో నీరే తాగుతున్నారు. మరికొందరు ఫ్రిజ్ ఉన్నా కుండలో వాటర్ ఆరోగ్యానికి



మంచిదని మట్టి కుండలోని నీరు తాగుతుంటారు. కాగా, మట్టి కుండలోని నీరు తాగడం వలన కలిగే ప్రయోజనాలు ఏవో ఇప్పుడు చూద్దాం. కుండలో నీరు సహజంగానే చల్లగా ఉండటమే కాకుండా రుచిగా ఉంటాయి. వేసవిలో గ్యాస్ అసిడిటీ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. అయితే కుండ నీరు తాగడం వలన వాటి నుంచి విముక్తి పొందవచ్చును. అలాగే శ్వాస కోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక వేసవిలో చాలా మంది డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. కాగా, మట్టి కుండలోని నీరు ఆ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాకుండా ఎండ తాపానికి చర్మం జిడ్డుగా, మొటిమలు వంటి సమస్యలు వస్తాయి. మట్టి కుండలోని నీరు తాగడం వలన వాటి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా మట్టి కుండలోని నీరు తాగడం వలన జీర్ణక్రియ బాగుంటుంది. వడదెబ్బ తగిలిన వారికి కూడా ఈ నీరు మంచి ఔషధంగా పనిచేస్తాయి.

## పెదాలు నల్లగా మారుతున్నాయా.. ఈ నూనెను రాసుకుంటే గులాబీ రంగులోకి మారతాయట..

చాలా మంది యువత ఆరోగ్యం పై, అందంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తుంటారు. అందులో భాగంగానే తమజుట్టుకు, ముఖం అందంగా కనిపించేందుకు ఆముదం రాసుకుంటుంటారు. అంతే కాదు కొంత మంది ఆ నూనెను ఆహారంలో కూడా చేర్చుకుంటారు. ఈ ఆముదంలో అనేక ఔషధ గుణాలు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఒమేగా 6, 9 వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఇందులో ఉంటాయి. విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఆముదంలో ఉన్నాయి. ఈ నూనెను ఆహారంలో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అలాగే జీర్ణక్రియను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ నూనెను రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల అలర్జీలు, మొటిమలు, మచ్చలు, మొదలైన సమస్యలు దూరమవుతాయి. మీరు



ప్రతిరోజూ మీ పెదవుల పై ఆముదం నూనెను రాసుకుంటే, అది మీ పెదాలను మృదువుగా, గులాబీ రంగులో మార్చడంలో సహాయ పడుతుంది. అంతే కాదు ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆముదం రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు..

పెదవుల పిగ్మెంటేషన్ పోతుంది.

చనిపోయిన చర్మం క్లియర్ అవుతుంది.

పెదవుల పొడిబారితనం పోతుంది.

పెదవులు సహజంగా తేమగా, హైడ్రేటెడ్ గా ఉంటాయి.

పగిలిన పెదాలను వదిలించుకోవాలి.

పెదాల నల్లని సమస్య దూరమవుతుంది.

క్రమంగా పెదవులు సహజంగా గులాబీ రంగులోకి మారతాయి.

పెదవుల పై ఆముదం ఎలా రాయాలి..

పెదాలను సహజంగా గులాబీ రంగులోకి మార్చడానికి మీరు నేరుగా ఆముదం నూనెను అప్లై చేయవచ్చు. దీని కోసం ఒకటి లేదా రెండు చుక్కల ఆముదం తీసుకుని, దానితో మీ పెదాలను మసాజ్ చేయండి. మీరు దీన్ని ప్రతిరోజూ ఉదయం ఇంటి నుండి బయలుదేరే ముందు, రాత్రి పడుకునే ముందు మీ పెదవుల పై రాయాలి. మీకు కావాలంటే మీరు సహజ పదార్థాల సహాయంతో ఇంట్లోనే కాస్టర్ ఆయిల్ లిప్ బామ్‌ను తయారు చేసుకోవచ్చు. దీని కోసం, ముందుగా పాన్‌లో షియా బటర్‌ను కరిగించాలి. ఆపై గ్యాస్‌ను ఆపివేయాలి. అది కరిగిన తర్వాత ఒక చెంచా ఆముదం, తేనె, మీకు నచ్చిన ఏదైనా నూనెను జోడించండి. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఈ లిప్ బామ్‌ను తప్పనిసరిగా అప్లై చేయాలి. ఇలా చేయడం ద్వారా పెదవులు అందంగా కనిపిస్తాయని చెబుతారు.

## ఈ తప్పులు అస్సలు చేయొద్దు..

### కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంది..!



ప్రస్తుత కాలంలో మూత్రసంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా UTI వ్యాప్తి కేసులు పెరుగుతున్నాయి. ఇది సాధారణ సమస్య అయినప్పటికీ..

శరీరాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. %ఖ×% వ్యాప్తి అనేక రకాల సమస్యలకు కారణం అవుతుంది. పొత్తి కడుపులో నొప్పి, అసౌకర్యం, మూత్రాశయం, దిగువ పొత్తికడుపులో ఉన్న మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది. యూటీఐకి సరైన సమయంలో చికిత్స అందించకపోతే కిడ్నీ పాడయ్యే అవకాశం ఉంది. అనేక సందర్భాల్లో ప్రజలు యూటీఐ ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. దీని కారణంగా సమస్య మరింత పెరుగుతుంది.

యూరాలజి నిపుణుల ప్రకారం.. యూటీఐ అనేది మూత్రనాళంలోని ఏదైనా భాగంలో ఏర్పడే ఇన్‌ఫెక్షన్. సకాలంలో చికిత్స చేయకపోతే.. యూటీఐ పేషెంట్ మూత్రపిండాలు దెబ్బతింటాయి. కిడ్నీ పూర్తిగా చెడిపోతే మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకే యూటీఐ నివారణకు తక్షణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ముందుగా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. ఎక్కువగా నీరు తాగాలి. ఇలా చేయడం వల్ల యూటీఐకి కారణమయ్యే బ్యాక్టీరియా మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వ్యాది ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఈ తప్పులు అస్సలు చేయొద్దు..**

యూటీఐని నివారించాలనుకుంటే.. కొన్ని తప్పులు అస్సలు చేయొద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు. మూత్రాన్ని ఎక్కువసేపు నిలిపి ఉంచుకోవద్దని చెబుతున్నారు. అలా చేయడం వల్ల మూత్రనాళంలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. తడి లోదుస్తులను ధరించవద్దు. మలవిసర్జన తరువాత పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. లైంగిక చర్య తరువాత కూడా మూత్ర విసర్జన చేయాలి. ఇలా చేయడం వల్ల బ్యాక్టీరియా బయటకు వెళ్లిపోతుంది. అన్నింటికంటే ముఖ్యంగా యూటీఐ వ్యాప్తి లక్షణాలను విస్మరించొద్దు. ఈ లక్షణాలు చాలా కాలంపాటు శరీరంలో ఉంటే.. చికిత్స చేయకపోతే మూత్రపిండా క్రమంగా క్షీణించడం ప్రారంభం అవుతుంది. ఇది మరింత ప్రమాదానికి దారి తీస్తుంది. అందుకే అలర్ట్‌గా ఉండాల్సిన అవసరం ఉంది.

యూరిన్ ఇన్‌ఫెక్షన్ లక్షణాలు..

తరచుగా మూత్ర విసర్జన.

పొత్తి కడుపులో నొప్పి.

మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది.

మూత్రంలో మండుతున్న అనుభూతి.

# బిజినెస్ వాయిస్

## పెట్టుబడిదారులకు సాయం చేసే నయా సిస్టమ్.. పెట్టుబడిదారులు, వ్యాపారులకు పండగే..!

గత సంవత్సరం స్టాక్ మార్కెట్‌లో 'టీ౦1' (ట్రేడింగ్ డే ప్లస్ వన్) సెటిల్‌మెంట్ సైకిల్‌కు పూర్తిగా మారిన మొదటి దేశంగా అవతరించిన తర్వాత భారతదేశం మార్చి 28, 2024న అదే రోజు షేర్ సెటిల్‌మెంట్ సిస్టమ్‌ను (టీ౦0) ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సిస్టమ్‌ను 'బీటా' మోడ్‌లో రూపొందించారు. ఇది ప్రస్తుతానికి ఎంపిక చేసిన 25 షేర్ల వరకు అందుబాటులో ఉంటుంది. పైగా ఈ సిస్టమ్ కొంతమంది బ్రోకర్ల ద్వారా అందిస్తున్నారు. కొత్త సంక్షిప్త ట్రేడింగ్ సైకిల్ గురించి, పెట్టుబడిదారులు తెలుసుకోవాల్సిన విషయాలను వివరాలను తెలుసుకుందాం. తాజా టీ౦0 సెటిల్‌మెంట్ సైకిల్‌లో పెట్టుబడిదారులు తమ డీమ్యాట్ ఖాతాల్లోని షేర్లను అదే రోజున పొందే అవకాశం ఉంటుంది. టీ అనేది వాణిజ్య దినం. అయితే 0 అనేది సెటిల్‌మెంట్ కోసం తీసుకున్న రోజుల సంఖ్య. ఉదాహరణకు మీరు సోమవారం నాడు షేరును కొనుగోలు చేస్తే, ప్రస్తుతం మంగళవారం కాకుండా అదే రోజు (సోమవారం) మీ డీమ్యాట్ ఖాతాలో జమ అవుతుంది. డీమ్యాట్ ఖాతా అంటే షేర్లను డిజిటల్‌గా ఉంచే ఖాతా. ప్రస్తుతం భారతదేశం టీ౦1 సైకిల్‌ను అనుసరిస్తోంది అంటే ట్రేడ్‌లు మరుసటి రోజుతో పరిష్కరిస్తారు.



పెట్టుబడిదారులకు, వ్యాపారులకు ప్రత్యేక సాయం

కుదించబడిన షేర్ సెటిల్‌మెంట్ సైకిల్ వేగంగా నిధుల రోలింగ్ కారణంగా మార్కెట్‌లో లిక్విడిటీని పెంచుతుంది. తక్షణ లిక్విడిటీని చూసే వ్యాపారులు, పెట్టుబడిదారులకు టీ౦0 సెటిల్‌మెంట్‌ను ప్రవేశపెట్టడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. నిధులను వినియోగించుకోవడానికి, మార్కెట్‌పై త్వరగా స్పందించడానికి వీలు కల్పిస్తుంది. మార్కెట్‌లోకి పరిమిత నగదుతో వచ్చే రిటైల్‌కు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే చిన్న పెట్టుబడిదారులకు ఇది ట్రేడింగ్ ల్యాండ్‌స్కేప్‌ను విప్లవాత్మకంగా మారుస్తుంది. సెటిల్‌మెంట్ సైకిల్‌ను కుదించడం అంటే స్వింగ్ ట్రేడర్‌లకు సరైన సమయానికి రాబడులు రావడానికి నిధులను సరైన రీతిలో వినియోగించడమని నిపుణులు పేర్కొంటునలనారు. ఈ మార్పు రిటైల్ పెట్టుబడిదారులకు రిస్క్ ఎక్స్‌పోజర్‌ను గణనీయంగా తగ్గిస్తుంది. సిస్టమ్ ఫండ్స్ మరియు సెక్యూరిటీలకు ఒకే రోజు యాక్సెస్‌ను హామీ ఇస్తుంది. తద్వారా కౌంటర్‌పార్టీ మరియు డ్యూరేషన్ రిస్క్‌లను తగ్గిస్తుంది. అయితే అధిక మొత్తంలో ట్రేడ్‌ల కారణంగా అన్ని కౌంటర్‌పార్టీలకు ప్రారంభ రోజుల్లో కొన్ని సాంకేతిక పరిమితులు, లోపాలు ఉండవచ్చు, తాప్సే చెప్పారు.

టీ౦0 సెటిల్మెంట్ సిస్టమ్ అందించే 25 షేర్లు బీఎస్ఈ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఒకే రోజు సెటిల్‌మెంట్ కోసం 25 కంపెనీల షేర్లు అందుబాటులో ఉంటాయి. అంబుజా సిమెంట్స్, అశోక్ లేలాండ్, బజాజ్ ఆటో, బ్యాంక్ ఆఫ్ బరోడా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, బిర్లాసాఫ్ట్, సిప్లా, కోఫోర్జ్, దివీస్ లేబొరేటరీస్, హిందాల్కో ఇండస్ట్రీస్, ఇండియన్ హోటల్స్ కంపెనీ, జేఎస్‌డబ్ల్యు స్టీల్, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఎంఆర్ఎఫ్, నెస్ట్లే ఇండియా, ఎన్ఎండీసీ, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ, సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా కమ్యూనికేషన్స్, ట్రెంట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వేదాంత షేర్లు అందుబాటులో ఉంటాయి.

## షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ నుంచి ఐపీఓ..

### రూ.7,000 కోట్ల సమీకరణ!




ప్రముఖ వ్యాపార సంస్థ షాపూర్జీ పల్లోంజీ గ్రూప్‌నకు చెందిన నిర్మాణ, ఇంజినీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపీఓకి రానుంది. ఈ మేరకు మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ అనుమతి కోరుతూ ప్రాథమిక పత్రాలు సమర్పించింది. రూ.7,000 కోట్ల సమీకరణకు దరఖాస్తు చేసుకుంది. దీంట్లో రూ.1,250 కోట్లు కొత్త షేర్ల జారీ ద్వారా.. మరో రూ.5,750 కోట్లు 'ఆఫర్ ఫర్ సేల్ (OFS)' కింద సమీకరించనున్నట్లు వెల్లడించింది. ఓఎఫ్ఎస్‌లో భాగంగా గోస్వామి ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ తమ వాటాలను విక్రయించనున్నట్లు ప్రాథమిక పత్రాల ద్వారా తెలుస్తోంది. 2023 డిసెంబర్ నాటికి ఆఫ్కాన్స్‌లో గోస్వామి ఇన్‌ఫ్రాకు 72.35 శాతం వాటాలున్నాయి. మిగిలిన 16.64 శాతం వాటా షాపూర్జీ పల్లోంజీ అండ్ కంపెనీ చేతిలో ఉన్నాయి. ఐపీఓలో (%ఖూఉ%) సమీకరించిన నిధుల్లో రూ.150 కోట్లు మూలధన వ్యయానికి, రూ.350 కోట్లు నిర్వహణ మూలధన వ్యయం, రూ.500 కోట్లు రుణ చెల్లింపులకు ఉపయోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, డీఏఎం క్యాపిటల్, నొమురా, జెఫరీస్, ఎస్‌బీఐ క్యాపిటల్ ఈ పబ్లిక్ ఇష్యుకు లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. భారత్‌తో పాటు అంతర్జాతీయంగా ఆఫ్కాన్స్ పలు ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ ప్రాజెక్టులు చేపడుతోంది. పది ఆర్థిక సంవత్సరాల్లో 15 దేశాల్లో 76 ప్రాజెక్టులు పూర్తి చేసింది. వీటి కాంట్రాక్టు విలువ దాదాపు రూ.52,200 కోట్లు. ప్రస్తుతం 13 దేశాల్లో 67 ప్రాజెక్టుల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. వీటి ఆర్డర్ బుక్ విలువ రూ.34,888 కోట్లు. దీంట్లో రూ.26,093 కోట్లు దేశీయ, రూ.8,795 కోట్లు అంతర్జాతీయ ప్రాజెక్టులకు సంబంధించినవి. మరోవైపు ఈ కంపెనీ వద్ద పలు ప్రత్యేకమైన యంత్రాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అటల్ టన్నెల్, హై-స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్, దిల్లీ- మేరఠ్ రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్, దిల్లీ మెట్రో ఫేజ్-IV వంటి కీలక ప్రాజెక్టులను దక్కించుకుంది.

2023 సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల వ్యవధిలో కంపెనీ ఆదాయం రూ.6,655 కోట్లు, నికర లాభం రూ.195 కోట్లుగా నమోదైంది. చివరిసారి ఎస్‌పీ గ్రూప్ నుంచి 2019 ఆగస్టులో స్టెర్లింగ్ అండ్ విల్సర్ సోలార్ ఐపీఓకి వచ్చింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 30 మార్చి 2024




www.viswamvoice.com

## రెల్లికుల సంఘీయుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

### - రెల్లి ఆత్మీయ సమావేశంలో టీడీపి, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి వాసు,అనుశ్రీ

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

రెల్లికుల సంఘీయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు తనకు తెలుసునని వాటిని శాశ్వతంగా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని రాజమహేంద్ర వరం తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) ప్రకటించారు.స్థానిక రవణం స్వామి కల్యాణ మండపంలో సాయంత్రం రెల్లి ఆత్మీయ కలయికను రెల్లి కులస్తులు నిర్వహించారు. నీలాపు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వాసు మాట్లాడుతూ తోపుడుబండ్లపై పళ్ళు ,ఇతరత్రా చిన్న,చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న రెల్లి కార్మికులకు వ్యాపార పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, చెప్పారు.రుణాల విషయంలో గానీ విద్యా ఉద్యోగ విషయాల్లో రిజర్వేషన్ కోటాగాని వచ్చే విధంగా తప్పనిసరిగా కృషిచేస్తామని, ఇప్పటికే మానిఫెస్టోలో ఈ విషయాలను పొందుపరిచినట్లు ఆయన చెప్పారు. మీ సమస్యలు మీరే పరిష్కరించు కునే విధంగా మీలో నాయకత్వాన్ని కూడా తయారు చేస్తున్నామని తెలిపారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నాయకత్వ పటిమ పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. మీ మీద ఎవరో పెత్తనం చేసే తీరు ఉండకూడదని, మీరే నాయకులుగా ఎదగాలని ఆయన అన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ పరంగా ఎన్నో పదవులు పార్టీ పరంగా ఇచ్చామని వాసు తెలిపారు. చివరి నిమిషంలో గంటలకొద్దీ కూర్చోబెట్టి వైసిపి వాళ్ళు పట్టాలు ఇచ్చారని అయితే ఆ పట్టా కు సంబంధించి స్థలం ఎక్కడ ఉంది, హద్దులు ఏమిటి అనేది ఉందా అని ఆయన ప్రశ్నించారు. అసలు భూమే లేని పట్టాలు మీకెలా ఇస్తారని ఆయన వాపోయారు. ఈ వాస్తవాలు తెలుసుకుని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలని ఆయన కోరారు.నగర జనసేన పార్టీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన రెల్లి కుల సంఘీయులు ఇప్పుడు అధికార పార్టీ దాష్టీకాలకు విసుగు చెంది మీ అంతట మీరు స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకుని మమ్మల్ని ఆహ్వానించడం శుభపరిణామమని అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి వాసుకి సంఘీభావం తెలిపినందుకు అభినందిస్తున్నానని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన ఒకేఒక మాటతో రెల్లికులస్థులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. మీ అందరి అభ్యున్నతికి జనసేన కృషి చేస్తుందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే మీ అందరి ప్రగతికోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.నీలాపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదిరెడ్డి అంటే పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు... అందులోనూ ఆదిరెడ్డి శ్రీనివాస్ అంటే తెలియని వారెవరూ ఉండరని అన్నారు. సామాజికంగా,రాజకీయంగా పేరు ప్రఖ్యాతులు కలిగిన వీరు భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పేద ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు ఏనాటి నుంచో చేస్తూ ఎంతో మందిని ఆదుకున్నారని అన్నారు. ఇటువంటి మంచి మనుషులు చట్ట సభలకు వెళ్లడం వల్ల వారి ద్వారా సమాజానికి ఎంతో మేలుచేకూరుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి టీడీపీ - జనసేన - బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్ కి అధిక మెజారిటీతో విజయం చేకూర్చేందుకు మనమంతా కలిసి కట్టుగా పనిచేద్దాం..విజయం చేకూర్చిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ అదిరెడ్డి అప్పారావు, నగర టిడిపి అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ చెన్నా వీరభద్రరావు,జనసేన పార్టీ నగర కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్,ఛాంబర్ పూర్వదక్షుడు దొండపాటి సత్యంబాబు, టీడీపీ నాయకులు కారంగి వీర్రాజు,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చినరాజు, తెలుగుదేశం నాయకులు రాయప్పన్న, జనసేన నాయకులు భాషా లిమ్రా, ఇంద్ర,తదితరులు పాల్గొన్నారు.



## అల్లా కృప అందరిపైనా ఉండాలి

### - నగరంలోని రాయల్ మసిదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపి భరత్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

పవిత్ర రంజాన్ మాసంలో అల్లా చూపిన మార్గంలో ముస్లింలు నడుచుకుంటూ పదిమందికీ ఆదర్శంగా నిలుస్తున్నారని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక మెయిన్ రోడ్డు వన్ టౌన్ పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న రాయల్ మసీదులో రంజాన్ మాస సందర్భంగా ముస్లింలు నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ఎంపీ భరత్ హాజరయ్యారు. సయ్యద్ యూనస్ ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో ఎంపీ పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రంజాన్ మాసం నెల రోజులూ అత్యంత కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ అల్లా సేవలో నిమగ్నం కావడం అదృష్టం అన్నారు. కష్టాల్లో ఉన్నవారిని మానవత్వంతో ఆదుకోవడం, అందరిపైనా ప్రేమతో మెలగడం, ఉన్నదాంట్లోనే ఇతరులకు సహాయం చేయడం ఇవన్నీ అల్లా ఆదేశం మేరకు నడుచుకోవడం గొప్ప విశేషమన్నారు. ఇటువంటి మంచి గుణాలతో సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అల్లా కృప అందరిపైనా ఉండాలని, మానవాళి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ముస్లింల చిరకాల కోరిక షాదీ ఖానా నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా శాంక్షన్ చేయించి, శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. ఈ షాదీ ఖానా నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరు చేసినట్టు ఎంపీ భరత్ తెలిపారు. అలాగే తన పిలుపునకు స్పందించి పలువురు ముందుకు రావడంతో కోటికి పైగా విరాళాలు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అద్భుతమైన, అతి పెద్ద షాదీ ఖానా రాజమండ్రిలో నిర్మాణం కాబోతోందన్నారు. ముస్లింలకు ఏ సమయంలో ఏ అవసరం వచ్చినా ఈ చోటా భయ్యా భరత్ ఉన్నాడనే విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. మీలో ఒకడిగా మీ వాడిగా ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తానని ఎంపీ భరత్ భరోసా ఇచ్చారు.కార్యక్రమం లో సయ్యద్ ఖాసిం, రజాక్,అరీఫ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక పురోగతి కోసం మహిళా సంఘాలు కృషి చెయ్యాలి

### - డా.రాయవరపు సత్యభామ పిలుపు

**కాకినాడ,విశ్వం వాయిస్ దినపత్రిక:**

మహిళల ఆర్థిక పురోగతి కోసం మహిళా సంఘాలు కృషి చెయ్యాలి అని రాయవరపు సత్యభామ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.రాయవరపు సత్యభామ పేర్కొన్నారు. కాకినాడ తోట సుబ్బారావు నగర్లో రాయవరపు సత్యభామ చారిటబుల్ ట్రస్ట్, శివశక్తి మహిళా సంఘం, వుమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హెలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాకినాడ పరిసర ప్రాంతాలలో గల మహిళలు అంత కలిసి హెలీని జరుపుకున్నారు. మహిళలు అంత ఒకరికి ఒకరు రంగులు రాసుకుని హెరీలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.కార్యక్రమం లో భాగంగా హెరీలీ కేక్ ను రాయవరపు సత్యభామ కట్ చేసి మహిళలకు తినిపించి హెరీలీ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈసందర్భంగా డా. సత్యభామ మాట్లాడుతూ మహిళలు అంత ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళా సంఘం నాయకురాలు రాజకుమారి, పద్మలు మాట్లాడుతూ మహిళలు అంత కలిసి హెరీలీ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు అందరికి కృతజ్ఞతలు తెలియజేసి హ్యాండ్ బ్యాగులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ముంజులూరి అనంతలక్ష్మి,సుగుణా సింగ్, గంగాభవానీ,దుర్గాడ కుమారి,వంకా వరలక్ష్మీ, కామేశ్వరి,మజోజ్ఞ, పద్మ,అనుషా,మణి,లవణ్య,స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాల పోసికుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఇటీవల హైదరాబాద్ లైన్స్ భవనంలో హోప్ తి యాలాజికల్ యూనివర్సిటీ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్స్ ప్రధానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాజీ మంత్రి వేణుగోపాలచారి. డాక్టర్ బి.మధుసూదన్ రిటైర్డ్ జడ్జ్ మరియు మాజీ ఐఏఎస్, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ చందన వర్ధన్ చేతుల మీదగా స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసి కుమార్ కు హోప్ తీయలాజికల్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా తాను చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన సంస్థ వారికి విచ్చేసిన అతిథులకు పోసి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు పండు ప్రేమ్ కుమార్, కే జ్యోతి మాట్లాడుతూ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసికుమార్ దివ్యాంగులకు వృద్ధులకు ఎంతో సేవ చేశారని గత నాలుగు సంవత్సరములుగా నిత్య అన్నదానంతో ఎంతోమంది భేద సాధల ఆకలి తీరుస్తున్నారని ఇలాంటి మంచి వ్యక్తికి డాక్టరేట్ మాయూనివర్సిటీ ద్వారా ప్రధానం చేయటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్ము ప్రవీణ్ కుమార్,డాక్టర్ డేవిడ్ పాల్,సినీ యాక్టర్ ముఖేష్,హోప్ తీయలాజికల్ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## క్షుణ్ణంగా తనిఖీ చేయండి:ఆర్డీఓ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి %ఽ% రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశ వర్ధన్ రెడ్డి అల్లవరం సెంటర్ లో శుక్రవారం సాయంత్రం ఎం సి సి టీమ్, ఎఫ్ ఎస్ టి టీమ్ లు చేస్తున్న వాహన తనిఖీ నీ పరిశీలించి స్వయంగా కొన్ని వాహనాలు తనిఖీ లు చేసి ప్రజలకు నగదు 50 వేలు మించి సరైన ఆధారాలు లేకుండా తీసుకు వెళ్ళ రాదని అవగాహన కల్పించారు. సీ విజిల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులు 90 నిమిషాల్లో పరిష్కారం చేయాలని ఎఫ్ ఎస్ టి టీమ్ ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు , గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలు పై చర్యలు తీసుకోవాలని తహశీ, ఎంపిడిఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహశీల్దార్ సునీల్ కుమార్, ఎం ఈ ఓ 2 ఎస్ ఏడుకొండలు, ఆర్ ఐ దుర్గా శ్రీను,పోలీస్ సిబ్బంది శేఖర్ బాబు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపితోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలిపోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం

**కొత్తపేట మార్చి 29. విశ్వం వాయిస్ న్యూస్.**

పేదల కోసం అనేక పథకాలు మౌలిక సదుపాయాలు తీసుకువచ్చి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్వర్యంలో 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆమె స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును సీఎం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఒక పార్లమెంటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు, ట్రెజరర్ ఎస్.సత్తిబాబు రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి.నారాయణరావు బాలు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి యాళ్ళ ఉదయ్, దాట్ల బాబు, త్సామా బాబు,సలాది బాబూరావు, సలాది పుల్లయ్య నాయుడు, కుడుపూడి బుజ్జి,పెంద్ర రమేష్, ఆరుమిల్లి సాయిబాబు,చొల్లంగి సత్తిబాబు, జాలెం సుబ్బారావు, పెచెట్టి చిన్నారావు,గన్నవరం రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సారా అమ్మకాలు ఆపండి... అప్పుడే ఓట్లేస్తామండి...!?

### శంఖవరం - వేళంగి రోడ్డును త్వరగా పునర్నిర్మించండి
### గొంధికొత్తపల్లి అరుంధతీ కాలనీ మహిళల అల్టిమేటం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

మా కాలనీలో ప్రత్యేకంగా 10 సారా దుకాణాలు ఉన్నాయి... రాత్రీ, పగలూ అనే తేడా లేకుండా విచ్చల విడిగా అమ్మకాలు జరుగుతున్నాయి... మా వాళ్ళు తాగి, తాగి చచ్చిపోతున్నారు... సీసాలకు సీసాలకు సారా తాగి పీపాలు కొసరు అడుగుతున్నారు... మొన్ననే ఓ కొడుకు చనిపోయాడు... రెండో కొడుకు కూడా అలాగే తయారు అయ్యాడు. మిగతా బిడ్డలను పోగొట్టుకోలేం... మా మగాళ్లను సారాకు బలిచ్చుకోలేం... ముందు మా కాలనీలో సారా అమ్మకాలు కొనసాగిస్తున్న ఆ 10 దుకాణాలనూ మాన్పించండి... అప్పుడే మీకు ఓట్లేస్తామని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధికొత్తపల్లి అరుంధతీయ కాలనీ మహిళలులు కొందరు సామూహికంగా వరుపుల సుబ్బారావును కోరారు. అలాగే శంఖవరం - వేళంగి రోడ్డు పునర్నిర్మాణం చేయించండని కోరారు.

నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న మాజీ ఎమ్మెల్యే వరుపుల శుక్రవారం 12.30 గంటలకు మండుటెండలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత భారత దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి వరుపుల, శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు పూల మాలనువేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, డాక్టర్ యడ్ల సత్యనారాయణ స్వగృహం వద్ద వరుపుల ఓటును అభ్యర్థించారు. సత్యనారాయణ సతీమణి అమ్మాజీ వరుపులకు కర్పూర హారతులిచ్చి, విజయ తిలకాన్ని దిద్దారు. అలా ఇళ్ళ దగ్గర వరుపుల ప్రచారం చేస్తూ ముందుకు వెళుతున్న క్రమంలో మహిళలు సారా అమ్మకాల గురించి వరుపులకు ఫిర్యాదు చేశారు. సారా అమ్మకాలను నిలుపుదల చేస్తామని, రోడ్డును కూడా త్వరలో పూర్తి చేయిస్తామని వరుపుల వారికి బదులిచ్చారు. సారా అమ్మొద్దని చెప్పిన మహిళలు అందరినీ పేరుపేరునా బహిరంగంగా తిడుతూ అమ్మకందార్లు గొడవలకు కాలు దువ్వుతున్నారని కొందరు మహిళలు తమ గోడును "విశ్వం వాయిస్" కు కూడా వివరించారు.



కాలనీలోని ప్రతీ ఇంటికి తిరిగి పార్టీ ప్రచార కరపత్రాలను పంపిణీ చేసి, తనకు, పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చెలమలశెట్టి సునీల్ కు రెండు ఓట్లేయమని వరుపుల అభ్యర్థించారు. ఈ సందర్భంగా పల్లా వీర్రాఘవ, పల్లా శివ, పల్లా మంగ, గింజాల సుజాత, గింజాల మంగ తోపాటు మరో 10 కుటుంబాల సభ్యులు వరుపుల సుబ్బారావు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు, ఇంఛార్జి వరుపుల నాయకత్వానికి ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వీరందరికి పార్టీ కండువాలను కప్పిన వరుపుల వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రౌతులపూడి మండలం బాబభూపాలపట్నం గ్రామంలో కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరొక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించ వలసిందిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోరారు. ఈ గొంధికొత్తపల్లి, బాబభూపాలపట్నం రెండు గ్రామాల్లోనూ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, పార్టీ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిర్భవించి దార్శనిక నేత చంద్రబాబు సారధ్యంలో తీర్చిదిద్దుకుని సామాన్యుల పార్టీగా విరాజిల్లుతున్న తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అల్లవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడలి వెంకటేశ్వరరావు, కోపనాతి తాతాజీ ,మంతెన సురేష్ రాజు, తోట నరసింహారావు, కాంద్రేగుల వీర వెంకట సత్యనారాయణ, ముత్యాల బాబి ,పశ్చిమ ఏడుకొండలు, ముత్తాబత్తుల రాంబాబు, పోతుల నాగరాజు, కొల్లు విష్ణుమూర్తి, యీసకొను సాంబశివరావు, వేగిరాజు శ్రీనివాసరాజు, కొల్లు నిర్గుణ రావు, కొప్పిశెట్టి రామకృష్ణారావు , పంపిరెడ్డి కాశీ విశ్వేశ్వర రావు, మామిడి శెట్టి శ్రీరామ్ ,గుంటూరు బాల పరసా కిరణ్, కడలి విజయ్, బల్ల సత్యనారాయణ గూడూరి పెదబాబు, రాయుడు రాంబాబు, రాసూరి రాంబాబు, కడలి కాళిదాసు, పోతుల అప్పారావు, నూకపెయ్యి రాంబాబు, మల్లిపూడి నవీన్, మంగం నాగేశ్వరరావు, నరేష్, కలిగితి సత్యనారాయణ, కాంద్రేగుల నరసింహమూర్తి, కాంద్రేగుల సత్యనారాయణ, చిట్టుగుల్ల ముఖేష్, దొమ్మేటి వివిఎస్ రాజు, నిచ్చెనకోళ్ల వెంకటరావు, వాసర్ల సూర్యనారాయణ, బూరా సత్యనారాయణ , మరియు వివిధ పదవులు ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ని కలిసిన వైస్సార్సీపీ రాష్ట జాయింట్ సెక్రటరీ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామం లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమితులైన పి. గన్నవరం రాజులు పాలెం కు చెందిన ఇందుకూరి నరసింహారాజు కి శుభాకాంక్షలు తెలియజేసి దుస్సాలువ పూలమాలతో సత్కరించి పార్టీ మిమ్ములను గుర్తించి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నియమించినందుకు శక్తి వంచన లేకుండా పని చేసి కృషి పట్టుదలతో మన శాసనసభ అభ్యర్థులను పార్లమెంట్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకుని రెండోసారి ముఖ్యమంత్రి కాబోయే ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మనం బహుమతిగా ఇవ్వాలని పలు సూచనలు సలహాలు చేసిన ఇజ్రాయిల్. ఈ కార్యక్రమంలో పేరిచర్ల రామకృష్ణ జిల్లా రైతు విభాగం కార్యదర్శి చేట్ల సత్యనారాయణ మాకే వెంకటరమణ నవుండ్రు రమేష్ తదితరులు.

# 42 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్)**
అంబాజీపేట మండలంలో పుల్లేటికుర్రు గ్రామంలో ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద శుక్రవారం 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం బాల విజయరావు, పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షులు, ఉప సర్పంచ్ వీర రవి, రాష్ట్ర ఎంబీసీ సంచార జాతుల డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య , చందన సత్తిబాబు, వీవర్స్ నాయకులు టీడీపీ యువనాయకుడు బాసిన సురేష్ , అంకం విజ్జేశ్వరరావు, చల్లా గణపతి, ఎం సత్తిబాబు ,కె శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఏర్పాటు చేసిన కేకు ను కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు.

# బత్తులా గతం మరచి మాట్లాడకు - జడ్పిటిసి కర్రి

## - త్వరలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజాపై రాజానగరం నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చేస్తున్న నిరాధారా ఆరోపణలు తగవని గతం మరిచి మాట్లాడితే త్వరలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు పలువురు వైకాపా నాయకులు బత్తులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం కోరుకొండ జక్కంపూడి కార్యాలయంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు పలువురు వైకాపా నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ బత్తుల స్థాయి తనకంటే చాలా చిన్నదని, ఎన్నో ఏళ్ల నుండి ప్రజలతో మమేకమే ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న జక్కంపూడి కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఘాటుగా హెచ్చరించారు. నియోజకవర్గంలో అవినీతి జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలకు సాక్షాలు ఉన్నాయా అని ప్రశ్నించారు? నీ కుటుంబం చీటీల పేరుతో, ఉద్యోగుల పేరుతో చేసిన దోపిడీలకు ఎఫ్ఐఆర్ లతో సహా సాక్షాలు ఉన్నాయని, త్వరలోనే నీ బాగోతం బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. గాదరాడలో నీ భార్యను జడ్పిటిసిగా నెగ్గించమని, దమ్ముంటే ఆ పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి స్వతంత్ర అభ్యర్థిగా రావాలన్నారు. జక్కంపూడి కుటుంబంలో స్వర్గీయ రామ్మోహన్రావు ఆటో యూనియన్ నాయకుడిగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకొని అంచలంచలుగా రాజకీయాల్లో ఎదుగుతూ ఉభయగోదావరి జిల్లాలకు కాంగ్రెస్ పార్టీలో చుక్కని వలె ఉంటూ మంత్రి పదవి అధిరోహించారని నేటికీ ఆయన పేరు మీద జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ పేరిట అనేక ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలు కానరావడం లేదన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది జక్కంపూడి కుటుంబమేనని అటువంటి వారిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రాజానగరం నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమతో జక్కంపూడి రాజా పరుగులు పెట్టిస్తున్నారని ఏ గ్రామం వెళ్ళిన ఆయన ముద్ర ఉంటుందని, ఎవరిని అడిగినా ఈ విషయం చెప్తారని హెచ్చరించారు. ఎన్డీఏ అభ్యర్థిగా ఉండబట్టి నీ వెనక నలుగురు కనిపిస్తున్నారని, ఎన్నికల తర్వాత నీ పరిస్థితి ఏమిటో గుర్తెరిగి, అసత్య ఆరోపణ మాని నియోజకవర్గంలో అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తిరుమలశెట్టి సత్యనారాయణ, కొండపల్లి దుర్గారావు, కడియాల పాపారావు, బొండాడ చందు, బొరుసు బద్రి, వాకా నరసింహారావు, కటకం బాబ్జి, పసుపులేటి బుల్లియ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు

## పక్కాగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు



**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**
ఎన్నికల ప్రక్రియలో కీలకం కానున్న అధికా రులలో జిల్లా కలెక్టర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఆర్వోగా, జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తార న్నారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నిం గ్, సహాయ రిటర్నింగ్ సెక్టార్, ప్రిసైడింగ్ అధికారులు బి ఎల్ ఓ లు ముఖ్యమేనని, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధుల్లో కొనసాగుతున్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ పూర్తయి ఫలితాలు వెలువడే వరకు రిటర్నింగ్ అధికారులే కీలక పాత్ర పోషిస్తారన్నారు. వీరితో పాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుందని. ఓటర్లుకు ఇబ్బందులు కలుగకుండా, రాజకీయపార్టీల వారు అభ్యర్థులు కోడ్ అతిక్రమించకుండా పర్యవేక్షిం చేందుకు ఎన్నికల కమిషన్ వీరికి ప్రత్యేక అధికారాలను అప్పగిం చిందన్నారు. ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావ రణం కల్పించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అభ్యర్థుల నామినేషన్ పత్రాలు దాఖలు, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బూత్ లెవల్ అధికారుల నుంచి జిల్లా ఎన్నికల అధికారుల వరకు ప్రత్యేక బాధ్యతలు నిర్వర్తిస్తార న్నారు. ఎన్నికల హడావుడి ప్రారం భమైన తరు ణంలో వాటి నిర్వ హణలో అధికారులు నిర్వర్తించే బాధ్యతలు బీ.

**(1) జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్**
జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారని. జిల్లా వ్యాప్తంగా ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ ఎన్నికలు ప్రశాంతం గా జరిపించడంలో కీలక భూమిక పోషిస్తారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారిగా కూడా వ్యవహరిస్తా రన్నారు.

**(2) అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి (ఆర్వో)**
ప్రతి నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారిని ఎన్నికల సంఘం తరపున నియమించి%శీ%దన్నారు. నోటిఫికేషన్ వెలువడనప్పటి నుంచి ఫలితాలు ప్రకటించే వరకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగా ఉంటుందని. ఎన్నికల ప్రవర్తనా నియ మావళి, అభ్యర్థుల ఖర్చు, నామిషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, ఉపసంహరణ. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, బ్యాలెట్ పేపర్ల తయారీ, కౌంటింగ్ వంటి కీలకమైన బాధ్య తలు రిటర్నింగ్ అధికారుల న వం క్ష ం లో నే జరుగుతుందన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారి సహకారంతో నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియకు వీరే పూర్తి బాధ్యత వహిస్తారన్నారు.

**(3) సహాయ రిటర్నింగ్ అధికారులు**
ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఆర్వోలకు సహాయా ధికారులుగా స్థానిక తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని. ఆర్వో చేపట్టే బాధ్యతల్ని వీరు సమన్వయంతో నిర్వహిస్తారన్నారు. ఆర్వోకి అన్ని విధాలా సహాయం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తారని. జిల్లావ్యాప్తంగా ఏడు నియోజకవర్గాలకు ఏ ఆర్ ఓ లను నియమించడం జరిగిందని వారు విధుల్లో నిమగ్నమై కొనసాగు తున్నారన్నారు.

**(4) ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు బృందాలు**
ప్రతి నియోజకవర్గానికి అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉంటా యని.. బృందాలు ఆయా మండ లాల్లో మద్యం, డబ్బు, ఓటర్లను ప్రలోభ పరిచేం దుకు, తరలించే సామగ్రి అక్రమ రవాణా జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నారన్నారు. నియోజక వర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిస్టిక్ అండ్ సర్వే లెన్స్, ఎం సి. సి బృందాలు విధుల్లో నిమగ్నమై ఉన్నాయ న్నారు. ఎన్నికలలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో పోలింగ్ నిర్వహణ తీరును ఎన్నికల అధికారులకు పంపడంలో మైక్రో అబ్జ ర్వర్లు కీలకంగా వ్యవహరి స్తారన్నారు ఎన్నికల ప్రక్రియలో చిట్టచివరి సిబ్బందే బూత్ లెవల్ స్థాయి అధికారి, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, దరఖాస్తులు వీరే పర్యవేక్షిస్తారని. అర్హులైన పౌరుల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా విధులు నిర్వర్తిస్తారన్నారు. ఓటరు నమోదు, జాబితా తయారీలో అధికారులకు తోడ్పాటు అందిస్తారన్నారు

**(5) సెక్టార్ అధికారులు**
ఎనిమిది నుంచి పది పోలింగ్ కేంద్రాల్ని పర్యవేక్షించేందుకు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించారని మండలంలో వివిధ శాఖల్లో పనిచేసే గెజిటెడ్ అధికారులని సెక్టార్ అధికారులుగా నియ మించగా వారు పూర్తిగా బాధ్యతలలో నిమగ్నమయ్యారన్నారు. వీరికి పోలీసు సిబ్బంది, వీడియో గ్రాఫర్ను కూడా కేటాయించా రన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూస్తారని. అవసరమైన చోట 144 సెక్షన్ను విధించే అధికారం వారికి ఉంటుందని. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలలో చేపట్టాల్సిన బందోబస్తును సిఫా రసు చేయడం వంటి విధులు పటిష్టంగా నిర్వహించడం జరుగు తో%శీ%దన్నారు శాంతి భద్రతల కొరకు పోలీస్ సెక్టార్ అధికారులను కూడా నియమించడం జరిగిందన్నారు

**(6) ప్రిసైడింగ్ అధికారులు**
ప్రతి పోలింగ్ బూత్ కు ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారని నిర్దేశించిన పోలింగ్ తేదీ రోజున పోలింగ్ సక్రమంగా జరిపించే బాధ్యతను నిర్వహిస్తారన్నారు ఆయన పోలింగ్ సిబ్బందితో కలిసి ఈవీఎంలు, వీవీపాట్ ను ఇతర పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రా నికి తీసుకువస్తారని. పోలింగ్ అనంతరం సీల్ వేసి స్ట్రాంగ్ రూంకు తరలిస్తారన్నారు. మరో అధికారి ఏపీవో ఉంటారని. పోలింగ్ కేంద్రాలలో జరిగే అన్ని కార్య కలాపాలన్నీ వీరి పర్యవేక్షణలోనే పూర్తిస్థాయిలో జరుగుతా యన్నారు.

# ఏసు త్యాగం సమస్త మానవాళికీ స్ఫూర్తిదాయకం

## - క్రైస్తవ భక్తుల 'గుడ్ ఫ్రైడే' ర్యాలీలో ఎం.పి భరత్ రామ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
భక్తుల పాపాల నుండి విముక్తి చేయడానికి, భక్తుల కష్టాలు తొలగించడానికి యేసు క్రీస్తు ఎన్నో కష్టాలు, అవమానాలు పొందారని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. శిలువపై ప్రాణాలు విడిచి,తిరిగి మూడవరోజు సమాధి నుండి లేచి వచ్చిన శుక్రవారం ఆయనను నమ్మిన భక్తులందరికీ పెద్ద పండుగ అన్నారు. శుక్రవారం రాజమండ్రి రూరల్ కొంతమూరు నుండి గోదావరి రైల్వే స్టేషన్ వరకూ కాలినడకన క్రైస్తవ భక్తులు 'గుడ్ ఫ్రైడే' సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఏసు శిలువపై ఉన్న దృశ్యంతో పాటు, శిలువలతో అనేక మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఎంపీ భరత్ ప్రసంగించారు. క్రైస్తవ భక్తులకు శుభ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఏసు త్యాగం, సహనం, ప్రేమ, కరుణ ప్రతీ ఒక్కరిలోనూ ఉండాలన్నారు. తోటివారిని అందుకోవడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. మానవాళిలో ఈర్ష్య, అసూయ, ద్వేషం తదితర అవగుణాలను రూపుమాపి ప్రతీ ఒక్కరినీ సన్మార్గంలో నడిపించడానికే ఏసుక్రీస్తు ఈ భూమ్మీదకు వచ్చారని చెప్పారు. క్రైస్తవ ధర్మాన్ని పాటించేవారు ఏసు శిలువ మీద పలికిన ఏడు మాటలు మననం చేసుకుంటూ ప్రార్ధనలు చేసుకుంటారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఏసు చూపిన బాటలో పయనించాలని, అప్పుడే శాంతి నెలకొంటుందని ఎంపీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి విచారణ, దివ్యదర్శిని దేవాలయం,ఆశయ సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ గోదావరి రైల్వే స్టేషను వద్దగల ఆశయం దేవాలయం వరకూ కొనసాగింది.





# పురుషోత్తపట్నంలో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనలు



**సీతానగరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో వున్న క్రైస్తవ సంఘాలలో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనలు జరిగాయి. క్రీస్తు సంఘ సేవకులు పి .రాజా మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో మనం నడుచుకోవాలని, సిలువపై కూడా శత్రువులను క్షమించమని తండ్రిని వేడుకున్న గొప్ప క్ష మామూర్తి ఏసుక్రీస్తు అని అన్నారు. అలాంటి మనస్సు అందరూ కలిగి వుండాలని ఆయన తెలియజేశారు.

# అక్షయ సేవాసంస్థ ఆర్థిక సహాయం



**విశ్వం వాయిస్ రావులపాలెం** స్థానిక రావులపాలెం మండలం దేవరపల్లి శివారు చెల్లి రేవు గ్రామానికి చెందిన కళ్యాణం యేసు రాజు సాయి కుమార్ వీళ్లిద్దరు అన్నదమ్ములకు ప్రమాదశాస్తు యాక్సిడెంట్ తీవ్ర గాయాలయి చికిత్స పొందుతున్నారు వీరు అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి పదివేల 10000 రూపాయలు,, సంస్థ సభ్యులు కే నరేష్ రెడ్డి గారు, 2000 రూపాయలు ఎస్ ఆంజనేయ రెడ్డి గారు,,1000 రూపాయలు డి విజయ్ గారు, 1000 రూపాయలు,, కే సూర్య కుమారి గారు, 500 ,రూపాయలు,, పి పురుషోత్తం గారు, 500 రూపాయలు,, కే కిరణ్ కుమార్ గారు, 500 రూపాయలు, మొత్తం, 15500 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతులు మీదుగా చెల్లి రేవు గ్రామం వెళ్లి ఇవ్వడం జరిగింది

# వైఎస్సార్ కాంగ్రెస్ లోకి వలసల వెల్లువ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్టంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అలాంటి పాలనే తిరిగి రావాలని కోరుతూ శుక్రవారం పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు రమణయ్యపేట వైద్యనగర్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పెనుగుదురు ఎంపిటీసీ, వైఎస్సార్ సీపీ నాయకులు బండారు వెంకటేశ్వరరావు, పితాని శ్రీనివాసు, కొప్పిశెట్టి భావన్నారాయణ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు జనసేన, టీడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. కరప ఎంపిటీసీ, వైఎస్సార్ సీపీ నాయకులు ప్యాట్నీడి సత్య భీమేశ్వరరావు(భీమన్న) ఆధ్వర్యంలో 50 మంది జనసేన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. వీరందరికీ వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. రూరల్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు తమ వంతు కృషి చేయనున్నట్లు వివరించారు. పార్టీలో చేరిన వారిలో మేడిశెట్టి శ్రీనివాస్, రాయుడు విష్ణు, పంపన అప్పారావు, కొప్పిశెట్టి అన్నవరం, చప్పిడి వెంకటేశ్వరరావు, అనుసూరి వెంకన్నబాబు, అనుసూరి గోపాలకృష్ణ, బక్కే అశోక్ కుమార్, ఈరుగుల శ్రీను, గాద శ్రీను, నేదునూరి దుర్గారావు, నేదునూరి తాతారావు, పేపకాయల సత్తిబాబు, కుంచే సత్యనారాయణ, పేపకాయల సూరన్న తదితరులు ఉన్నారు.

# ముమ్మిడివరం నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు కు అభినందనలు



**కొత్తపేట మార్చి 29. విశ్వం వాయిస్ న్యూస్.**
ముమ్మిడివరం నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు రాజును మురమళ్ళ పార్టీ కార్యాలయంలో కలిసి కొత్తపేట టిడిపి నాయకులు శుభాభివందనములు తెలియజేశారు. ముమ్మిడివరం అభ్యర్థిగా ఖరారు చేసిన నేపథ్యంలో ఆయన విజయాన్ని ఆకాంక్షిస్తూ మంచి మెజారిటీతో గెలుపొందాలని కంఠంశెట్టి శ్రీనివాస్ బండారు సత్తిబాబు ముత్యాల బాబ్జి గుబ్బల మూర్తి బండారు వీరన్న కాపు ఈ సందర్భంగా తెలియజేసారు. వారితో పాటు తాడి నరసింహారావు. దాట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డికి గాజు గ్లాసుతో శుభాకాంక్షలు తెలిపిన అడబాల

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వాసిరెడ్డి ఏసుదాసు ని టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సందర్భంగా కాకినాడ జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ బహూకరించి జనసేన కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి ఏసుదాసు తెలుగుదేశం జనసేన విజయానికి కృషి చేస్తానని అన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత పోసి కుమార్ కు చిరు సత్కారము



**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఇటీవల హెూప్ థియలాజికల్ యూనివర్సిటీ హైదరబాద్ వారి ద్వారా డాక్టరేట్ అందుకున్న స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసి కుమార్ కు వైయస్సార్సీపి నాయకులు న్యాయవాది గొందశి శ్రీనివాసులు రెడ్డి,కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దాల అను చేతుల మీదుగా చిరు సత్కారం జరిగింది. ఈ సందర్భంగా గొందేసి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవకు ఇప్పుడు గుర్తింపు ఉంటుందని పోసి కుమార్ కు గౌరవ డాక్టరేట్ లభించడమే దీనికి నిదర్శనమని రాబోయే రోజుల్లో మరిన్ని ఉత్తమ పురస్కారాలు పోసి కుమార్ అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దాల అను మాట్లాడుతూ సమాజ సేవలో మంచి పేరు గాంచిన ముత్యాల పోసి కుమార్ ప్రతినిత్యం బీద వృద్ధుల ఆకలి తీరుస్తూ వృద్ధుల దివ్యాంగుల సేవే మాధవ సేవగా భావించి ఎంతోమందికి సేవ చేస్తూ నిరంతరం అందరి మన్ననలు పొందుతూ ఉండే వ్యక్తి పోసి కుమార్ అభినందనీయులని కొనియాడారు.

## అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులను కలిసిన ఉదయ్‌శ్రీనివాస్



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ పార్లమెంట్ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక వలసపాకల మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు స్వగృహంలో టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలియచేశారు. వారు ఒకరికొకరు సత్కరించుకున్నారు. ఉదయ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, జనసేన విజయానికి కృషి చేస్తామని పిల్లి దంపతులన్నారు. ఉదయ్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన కలిసి ఎన్నికల్లో నన్ను, కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 49, 50వ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు పాలిక ఉషారాణి, పలివెల త్రిమూర్తులు గాయత్రి టీడీపీ, జనసేన నాయకులు కోటగిరి మహేంద్రబాబు, మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు, గట్టి రవి, జామి సత్తిరాజు, కోనాల కృష్ణ, యాళ్ల రాజా, మేడిశెట్టి ఏసు, యనమదల దొరబాబు, బొజ్జ భవాని సాంబశివరావు, ఎలాగా లోవరాజు, దొమ్మేటి వెంకటరమణ, పెమ్మాడి శ్రీను తదితరులు ఉన్నారు.

## వైసీపీ ప్రచారంలో దూసుకుపోతున్న రాపాక వరప్రసాద్



**విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధిలోని అయినవిల్లి మండలంలో అమలాపురం వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, శుక్రవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా దైవ సన్నిధిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.స్థానికులు హారతులతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ది జరిగింది అన్నారు. సంక్షేమ పాలన కోసం మరోసారి ప్రజలంతా వైసీపీకి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారీగా వైసిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# సింగవరం గ్రామంలో తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన మహాపాదయాత్ర

**సీతానగరం ,విశ్వం వాయిస్ న్యూస్**
:తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సింగవరం దుర్గమ్మ కాలనీలో జరిగిన మహా పాదయాత్రలో భాగంగా పవన్ కుమార్ ప్రత్యూష దేవి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బత్తుల బలరామకృష్ణ కుమార్తె బత్తుల ప్రత్యూష దేవి మాట్లాడుతూ పారిశుధ్య లోపం డ్రైజని వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సరైన రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అడిగిన వారి పై దౌర్జన్యానికి దిగుతున్నారని అన్నారు. జనసేన టిడిపి బిజెపి అధ్యక్షుల సారధ్యంలో ఉమ్మడి ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. స్థానిక రైతు కుటుంబానికి చెందిన బ త్తుల అన్ని విషయాలు తెలిసిన మనిషిగా సుపరిపాలన అందించడానికి కృషి చేస్తానన్నారు .జనసేన పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఎటువంటి రాజకీయ కుటుంబం కాకపోయినా జనసేన సీటు కేటాయించడం బత్తుల బలరామకృష్ణకు మహత్తర అవకాశం అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుంటామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతివారు తమ ఓటును జనసేన పార్టీకి వేసి మా కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. స్థానికంగా ప్రజలకు అనేక సేవలు అందిస్తామని జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానుల సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమానికి ఉత్తమ వైద్యం ,విద్య ,ఉద్యోగ అవకాశములు కల్పించే విషయంలో కృత నిశ్చయంతో ఉన్నామని, బత్తుల ప్రత్యూష తోట పవన్ కుమార్ లు తెలిపారు.



సింగవరం గ్రామ సర్పంచ్ సంగాని చినపోసియ్య మాట్లాడుతూ మూడు అడుగులు లోతు తవ్వితే నీరు వచ్చే ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చారని టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం వస్తే రోడ్డుకు అనుకుని ఉన్న స్థలాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఎమ్మెల్యే ఇచ్చిన 20 లక్షలతో తమ ఇష్టానుసారంగా డ్రైనేజీలు తీశారని,నీరు డ్రైనేజీ లోంచి కాలువలోకి వెళ్లకుండా కాలువలోంచి నీరు డ్రైనేజీలోకి వచ్చేటట్లు కట్టారన్నారు .పంచాయితీ సర్పంచ్ గా నేనేమీ చేయలేని పరిస్థితిలో ఉన్నానని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే డ్రైనేజీ, ఇండ్ల స్థలాల గురించి ఎమ్మెల్యే గారికి తెలియజేసి న్యాయం జరిగేటట్లు చేస్తానన్నారు .ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరరావు కె.విజయ శంకర్, వాలవల రాజా ,మండ రాంబాబు, సంగాని చినపోసియ్య, శశికళ, పి. పోసియ్య,రాజు, లక్ష్మణ్ ,దేవి, శుభ ,అరుణ, నగేష్, లక్ష్మి, టిడిపి జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాలు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదు

**నచ్చిన నాయకుడికి ఓటు వేయండి**
**బంధాలు, స్నేహాలకి విలువ ఇవ్వండి**
**వివాదాలతో ,విద్వేషాలతో జీవితాలను ఫణంగా పెట్టకండి**
**ఎం రామ్ నాయక్ : సర్కిల్ ఇన్స్పెక్టర్ పామూరు**

**విశ్వం వాయిస్ కనిగిరి/పామూరు మార్చి 29.**
రాజకీయాలు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదని, నచ్చిన నాయకుడికి ఓటు వేసుకునే స్వేచ్ఛ ప్రజలకు ఉందని ప్రతి ఒక్కరూ బంధాలకు ,బంధుత్వాలకు విలువనిచ్చుకొని, కక్షలకు, విద్వేషాలకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం రామ్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పౌరుడు బాధ్యతగా ఉండి, చట్ట వ్యతిరేకమైన పనులకు దూరంగా ఉండాలని సూచించారు. పామూరు సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం, ఆధారాలు లేని డబ్బు రవాణా లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే జైలుకు పోవడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియా కావచ్చు, ఇతర లోకల్ గ్రూపులు కావచ్చు ఆయా గ్రూపుల్లో మెసేజ్ ఫార్వర్డ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా మనం ఫార్వర్డ్ చేసే మెసేజ్ చట్ట పరిధిలో ఉందా లేదా, ఏమైనా విద్వేషాలకు వివాదాలకు దారితీస్తుందా అనేది తెలుసుకొని ఫార్వర్డ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఎవరైనా సామాజిక వర్గాల గురించి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో మెసేజ్లు ఫార్వర్డ్ చేసినచో ఇబ్బందులను కొని తెచ్చుకున్నట్లు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే పామూరు మండలంలో అక్రమ మద్యం కలిగి ఉన్న వారిపై




కేసులు నమోదు చేశామని, అలాగే గత ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని అతిక్రమించి ప్రవర్తించిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని అన్నారు. మన రాష్ట్రానికి చెందిన మద్యం మూడు బాటిల్ కన్నా ఎక్కువ కలిగి ఉంటే నేరంగా పరిగణిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల మద్యం ఒక్క బాటిల్ కలిగి ఉన్నా కూడా నేరమే అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో, కుటుంబాల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, ఎన్నికల సమయంలో చిన్న పొరపాటు చేసిన దాని పర్యవసానం పోలీస్ స్టేషన్లో నిందితుడిగా ముద్ర పడుతుందని అన్నారు. మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటారని, మండలంలోని ఏ గ్రామంలోనైనా గొడవలు జరిగే అవకాశాలు ఉంటే ఆ గ్రామస్తులు ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదుబాబు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆత్మ గౌరవ నినాదమే తెలుగు దేశం ఆవిర్భావం...!

**ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఆవిర్భావ వేడుకలు - 2024 ఎన్నికల్లోనూ తెలుగుదేశం విజయకేతనం**

**దేశ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషిస్తుంది - ప్రత్తిపాడు దేశం ఎమ్మెల్యే అభ్యర్థి సత్యప్రభ ఆశాభావం**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**
భారతదేశంలోని ఒక జాతీయ రాజకీయ పార్టీ తెలుగు దేశం పార్టీ. దీని వ్యవస్థాపకుడు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు. దీనిని 29 మార్చి 1982 లో ప్రారంభించాడు. అప్పటి వరకూ రాష్ట్రాన్ని ఏకపక్షముగా పాలిస్తున్న కాంగ్రేసు పార్టీకి ప్రత్యమ్నాయంగా ఒక ప్రాంతీయ పార్టీ ఉండాలనే ఆశయంతో ఎన్టీఆర్ స్థాపించాడు. ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వైభవంగా నిర్వహించింది. నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి, తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల (ఎన్.డి.ఏ. కూటమి) ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ నేతృత్వంలో ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, కేకును సత్యప్రభ కట్ చేసి, పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్, జై చంద్రబాబు అంటూ పార్టీ కార్యకర్తలు నినదించారు. అందరూ పరస్పరం శుభాకాంక్షలను తెలుపు కున్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సత్యప్రభ మాట్లాడారు.

తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడ్డమే ప్రధాన నినాదంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గడ్డపై ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రాంతీయ పార్టీ స్వల్ప కాలంలోనే రాష్ట్ర రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుని దేశ రాజకీయాల్లో ఎంతో ప్రభావాన్ని చూపిందని సత్యప్రభ అన్నారు. తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటూ ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు తెలుగు జాతి గుండెల్లో ధైర్యాన్ని నింపింది. ఓ ప్రభంజనంలా మారింది అన్నారు. తెలుగు బాష, తెలుగు ప్రజలు, తెలుగు జాతి అంటూ ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపుకి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం ఒక్కసారిగా తెలుగు దేశం పార్టీ వైపు చూసిందని పేర్కొన్నారు. పసుపు జెండా, అందులో నాగలి, గుడిసె, చక్రం ఎన్టీఆర్ ఉద్దేశ్యాన్ని తెలిపాయి. ఇకపై అంతా శుభమే అనేలా పశుపు, నేను రైతు పక్షపాతిని అని తెలిసేలా నాగలి, పేదల మనిషిని తెలిసేలా గుడిసె... అభివృద్ధికి చిహ్నంగా చక్రం ప్రజల మనసును గెలుచు కున్నాయి చెప్పారు. చైతన్య రధం నుండి ఎన్టీఆర్ చెప్పిన మాటలు తెలుగు వారికి ధైర్యాన్ని, భరోసాను ఇచ్చాయి. సినిమా ఆకర్షణ, ఎన్టీఆర్లో సేవా భావం గలిగిన కాషాయ వస్త్ర ధారణ ప్రజలను విశేషంగా ఆకట్టు కున్నాయి అన్నారు. పేదవాడికి కూడు, గుడ్డ, నీడ నినాదం పేదవాడి మనసు గెలుచుకొంది. పురుషులతోపాటు మహిళలకు కూడా సమాన ఆస్థి హక్కు నినాదం మహిళల్ని ఆకర్శించింది. ఉచిత నిర్భంద విద్య, సాగునీటి వనరులుగా నదుల అనుసంధానం వంటి విప్లవత్మాక నిర్ణయాలు టీడీపీ జెండాను రెప రెప లాడేలా చేశాయని గతాన్ని సత్యప్రభ గుర్తుచేశారు.



1983 రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 201 నియోజకవర్గ స్థానాల్లో టీడీపీ విజయం సాధించింది. కేవలం రెండు రూపాయిలకే కిలో బియ్యం, గృహ నిర్మాణం, మండల వ్యవస్థ ఏర్పాటుతో రాష్ట్రం అభివృద్ధిలో ముని ముందుకు పరుగులు తీసిందని సత్యప్రభ పేర్కొన్నారు. ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మరింత సమర్ధవంతంగా పార్టీని ముందుకు తీసుకొని వెళ్లారు. ప్రపంచానికి టీడీపీని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని పరిచయం చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఈ 2024 రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కూడా తెలుగు దేశం పార్టీ జెండా మరోసారి విజయకేతనం ఎగురవేయ నుందని, దేశ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషిస్తూ ముందుకు వెళ్ళనుందని సత్యప్రభ తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి.

## కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టింది

తెలుగుదేశంపార్టీ సత్యానందరావు



**కొత్తపేట మార్చి 29. విశ్వం వాయిస్ న్యూస్**
బడుగుల బ్రతుకులు మార్చింది ఆనాడు నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీనే అని కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద జరిగిన తెలుగుదేశం ఆవిర్భావ దీనోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు. తెలుగుదేశం జెండాను ఎగరువేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు పేదలు పడుతున్న కష్టం చూసి, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీని అన్న ఎన్టీఆర్ స్థాపించారని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీయని, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గంలోనీ నాలుగు మండలాల్లో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఎం ఎల్ ఎ అభ్యర్దిగా నాంబత్తుల రాజు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమండ్రి అర్బన్ జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాంబత్తుల రాజును జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ నియమించినట్లు తెలియజేశారు. రాష్ట్ర రాజకీయ వ్యవహారాలు చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ శ్రవణ్‌అన్న దృష్టికి తీసుకెళ్లారని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామం ఏజెన్సీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉద్యోగ ఉపాధి నిమిత్తం రాజమండ్రికి తరలిరావడం జరిగింది. దళిత




ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ తనకంటూ ఒక గుర్తింపు యువ నాయకుల్లో ఒక్కడిగా ఎదిగారు ప్రస్తుతం రాష్ట్ర ఎస్సీ ఐక్యవేదిక అధ్యక్షులుగా కొనసాగుతున్న నా మిత్రుడు నాంబత్తుల రాజును రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జేబీపీ పార్టీ నుండి ఎంపిక అయినందుకు రాజుకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.వల్లూరి సత్యానందం,జగ్గంపేట పేట జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో ఆయనను కూడా గెలిపించూ కోవాలని అన్నారు.

## ఎలక్షన్ కోడ్ అమలులో ఉండటంతో ముమ్మరంగా వాహన తనిఖీలు



**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**
రాజవొమ్మంగి మండలం కింద్రా జంక్షన్లో రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసి నాయుడు గారు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున కారు డిక్కీలు తనిఖీ చేశారు. నగదు, సారాయి, గంజాయి, మారక ద్రవ్యాలు అక్రమ రవాణా నివారించడంలో భాగంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఏలేశ్వరం నుండి నర్సీపట్నం వచ్చి పోయే వాహనాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనదారులతో రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసి నాయుడు గారు మాట్లాడుతూ వాహనదారులు అందరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్ప వని తెలియపరిచారు. ఈ తనిఖీల్లో రాజవొమ్మంగి ఎస్సై శ్రీ యస్ . వెంకయ్య , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ నీ కలసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అనుసురి పద్మ లత

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ని కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ



మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసురి పద్మ లతతో పాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుత్తుల వెంకటేశ్వర రావు(బాబీ) ఉన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు చిరస్మరణీయుడని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ, కాకినాడ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం వలసపాకల మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్తిబాబు స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. వారు కేక్ కోసి టీడీపీ, జనసేన కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఇతర నాయకులతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక న్యాయం చేకూరి, ప్రజలలో చైతన్యం వచ్చిందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేశ్‌ల నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతున్నదని అన్నారు. అవినీతి, అరాచక జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. ఈ ఇరువురి నాయకత్వంలో రానున్న ఎన్నికలలో కూటమి విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 49, 50వ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు పాలిక ఉషారాణి, పలివెల త్రిమూర్తులు గాయత్రి టీడీపీ, జనసేన నాయకులు కోటగిరి మహేంద్రబాబు, మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు, గట్టి రవి, జామి సత్తిరాజు, కోనాల కృష్ణ, యాళ్ల రాజా, మేడిశెట్టి ఏసు, యనమదల దొరబాబు, బొజ్జ భవాని సాంబశివరావు, ఎలాగా లోవరాజు, దొమ్మేటి వెంకటరమణ, పెమ్మాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అల్లూరి సీతారామరాజు నాటకం



**జగ్గంపేట,విశ్వంవాయిస్ దినపత్రిక:**
జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామ శివారులో ఉన్న సింగరమ్మ అమ్మవారి దేవస్థానం ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వాతంత్ర్య సమరయోధుడు,అల్లూరి సీతారామ రాజు చరిత్ర పరిశోధకులు పడాల రామారావు రచించిన అల్లూరి సీతారామరాజు నాటకం ప్రదర్శించ బడింది.ఈ సందర్భంగా జరిగిన సభకు దేవస్థానం కమిటీ చైర్మన్ తొట్టిపూడి నాగేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన తెలుగు తల్లి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు నాటకాన్ని ప్రదర్శించడం,ఆ నాటక రచయిత పడాల రామారావు తనయుడు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ తెలుగుజాతి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామ రాజు అని, ఆయన నాటక ప్రదర్శనకు సింగరమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు. అల్లూరి, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నా రు.అల్లూరి పాత్ర పోషించిన గోపు రాంబాబును పడాల అభినందించారు.సీతారామరాజు పాత్రను తునికి చెందిన గోపు రాంబాబు పోషించారు.నాటకంలో రెండు ఘట్టాలు సభికులను విశేషంగా ఆకర్షించాయి.సినీ నటులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అల్లూరి సీతారామరాజు సినిమా తీయడం గురించి 1956లో పడాల రామారావు రచించిన ఒక పాటను ఘంటసాల తదితరులు పాడి రికార్డు చేయబడిన..ఉప్పొంగి ఓ తెలుగు బిడ్డ..స్వాతంత్ర్య విప్లవ సమర రంగాన అనే పాటతో అభినయం,వందేమాతరం అంటూ చివరగా బ్రిటీష్ ముష్కరుల తుపాకీ గుళ్ళకు నేలకు ఒరిగిన ఘట్టం సభికులను ఉత్తేజపరుస్తూ ఆకట్టుకున్నాయి.న్నాటకంలో అన్ని పాత్రలు పోటాపోటీగా నటించారు. నేపధ్య గాయకులు,సంగీతం చక్కగా సమకూర్చారు.

## ఎన్.డి.యే కూటమి నుండి వైసీపీలోకి భారీ చేరికలు

**- నగరంలోని 15వ వార్డు ఇందిరా నగర్ లో..**

**-మేళతాళాలతో ఎంపీ భరత్ కు అఖండ స్వాగతం పలికిన ఇందిరా నగర్ ప్రజలు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
నగరంలోని 15వ వార్డులో టీడీపీ, జనసేన,బీజేపీలకు చెందిన నేతలు, కార్యకర్తలు రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ సమక్షంలో వైసీపీలో చేరారు.ఇందిరా నగర్ లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో వీరంతా వైసీపీలో చేరారు.ఎంపీ భరత్,నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు ఇందిరా నగర్ కు పార్టీ శ్రేణులతో వచ్చిన ఎంపీకి మేళతాళాలతో,పూలవర్షం కురిపిస్తూ అఖండ స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి, నుదుటన విజయ తిలకం దిద్ది..అన్నా నువ్వు ఎమ్మెల్యే కావాలి, మీ విజయానికి మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మాటిచ్చారు. నువ్వు నెగ్గితేనే రాజమండ్రి అభివృద్ధి చెందు తుంది.. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తారని మహిళలు



అన్నారు.భరతన్నా.. మేమే గడప గడపకూ వెళ్ళి ఓటర్లను కోరతాం..అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకూ నిద్రపోయేది లేదని ఆ ప్రాంత ప్రజలు ముక్త కంఠంతో చెప్పడం విశేషం. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు పాలిక శ్రీను,నక్కా శ్రీనగేష్,ఎన్వీ శ్రీనివాస్ తదితరులు ఎంపీ భరత్ వెంట ఉన్నారు.

# గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులను కాపాడాలి..

**- నగరంలో బిచ్చగాళ్ళ అందరిని ఆదుకోవాలి**

**- తన తండ్రి వర్ధంతి సందర్భంగా గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీ.కే. విశ్వేశ్వరరెడ్డి అన్నదానం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
దాత ఆశయాలకు విరుద్ధంగా రాజమహేంద్రవరం గౌతమీ జీవకారుణ్య సంఘం ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారని గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.మట్టే నారాయణమ్మ అనే దాత 40 సంవత్సరాల క్రితం గౌతమీ జీవకారుణ్య సంఘానికి 19.7 ఎకరాల స్థలాన్ని దానం చేసారని తెలిపారు.స్థానిక ప్రభుత్వాసుపత్రి రోడ్‌లో ఉన్న గౌతమీ జీవకారుణ్య సంఘంలో వృద్ధులకు టీ.కే.విశ్వేశ్వర రెడ్డి తండ్రి తేతలి కనికిరెడ్డి జ్ఞాపకార్థం శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌతమీ జీవకారుణ్య సంఘానికి చెందిన ఆస్తులన్నీ వృద్ధాశ్రమం సంస్థకే చెందాలని దాత వీలునామా రాసారన్నారు. దాన్ని పట్టించుకోకుండా ఆ.ర్టీ.ఓ కార్యాలయానికి మూడెకరాలు,గోరక్షణ సంఘానికి మూడెకరాలు, దేవాదాయ శాఖ డి.సి. ఆఫీస్,గెస్ట్‌హౌస్, ఆలయానికి రెండెకరాల స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నారన్నారు. కోట్లాది రూపాయల విలువైన ఈ భూములు అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. తాను గతంలో రెండుసార్లు గౌతమీ జీవకారుణ్య సంఘం పాలకవర్గానానికి చైర్మన్‌గా వ్యవహరించారని ఇక్కడ జరుగుతున్న విషయాలన్నీ తనకు తెలుసునన్నారు. దాత ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం వృద్ధులు, కుష్టురోగులు, అనాధలు, అంధులకు ఆశ్రయం కల్పించాల్సిన జీవకారుణ్య సంఘం స్థలాన్ని ఈ విధంగా కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. నగరంలోని చాలా చోట్ల బిచ్చగాళ్ల వల్ల ట్రాఫిక్‌కు, వాహన చోదకులు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, వారందర్నీ జీవకారుణ్య సంఘానికి తరలించి ఆహారం, వసతి, వైద్య సదుపాయం కల్పిస్తే బిచ్చగాళ్లు లేని నగరంగా మార్చడానికి అవకాశం ఉంటుందన్నారు. జీవకారుణ్య సంఘం ఆస్తులు సుమారు 500 కోట్లకు పైగానే ఉంటాయన్నారు. గతంలో ఎం.పీ.గా పనిచేసిన మాగంటి మురళీమోహన్ భోజనాలు చేసేందుకు హాలు నిర్మాణం చేసారని, ప్రస్తుత ఎం.పీ. మార్గాని భరత్‌రామ్ కోటి రూపాయలతో మూడు హాళ్లు నిర్మాణం చేసారని, వాటిలో వృద్ధుల కాలక్షేపానికి టి.వి., పేపర్ సదుపాయాన్ని కల్పించారన్నారు. నగరాన్ని బిచ్చగాళ్లు లేని విధంగా తయారు చేయడానికి అందరూ సహకరించాలని టీ.కే. కోరారు.



ఈ సందర్భంగా జీవ కారుణ్య సంఘం వృద్ధులకు రెండు కూలర్లను బహుకరించి టవల్ లను కూడా పంచినారు .
ఈ కార్యక్రమంలో తేతలి సుబ్బయమ్మ, తేతలి ఉమామహేశ్వరి, తేతలి వెంకట సత్యనారాయణ రెడ్డి, తేతలి పద్మావతి, తేతలి గురు రెడ్డి, తేతలు అరుణ, తేతలి సత్యవేణి, తేతలి కైలాష్ రెడ్డి, తేతలి రుషిత్ రెడ్డి, రాజమహేంద్రి కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య, తేతలి మితాక్షి మేఘన రెడ్డి, కోన అర్జున్ రెడ్డి, కోన వర్ధిని, జీవ కారుణ్య సంఘం వృద్ధాశ్రమ సిబ్బంది మోహన్ రావు, భాస్కరరావు, శ్రీనివాసు, విజయ్ కుమార్, మాధవి లత, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర

## - ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్రని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ %--% జనసేన %--% బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ కార్యాలయం వద్ద ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. అలాగే గీతా అప్సర్ థియేటర్ సమీపంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రెడ్డి మణేశ్వరరావు, క్వారీ సెంటరల్లో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు కొయ్యల రమణ, మొటమాటి సత్యనారాయణ, మూలగొయ్యి ఎన్టీఆర్ విగ్రహం వద్ద క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, లలిత నగర్ మెయిన్ రోడ్డు వద్ద క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి శ్రీనివాస్, ఆర్ట్స్ కళాశాల వద్ద క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కాశి నవీన్ కుమార్, పుష్కరాల రేవులో వద్ద క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బుడ్డిగ రాధా, పర్యవేక్షణలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆయా ప్రాంతాల్లో పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ అధికారం కోసమో లేక స్వలాభం కోసమో ఆవిర్భవించిన పార్టీ కాదన్నారు. ఆవిర్భావం నుంచి తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు. నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరిందన్నారు. మదారాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయిందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె తెస్తున్నారన్నారు. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో



ఉందన్నారు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లిందన్నారు. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణమన్నారు. నేటికీ సామాజిక న్యాయం నూరుశాతం అమలవుతున్నది ఒక్క తెలుగుదేశం పార్టీలోనే అంటే అతిశయోక్తి కాదన్నారు. దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి లేని విధంగా అత్యున్నత స్థాయిలో విధాన నిర్ణాయక మండలి (పొలిట్ బ్యూరో) ఒక్క టిడిపికి మాత్రమే ఉందన్నారు. టిడిపి హయాంలో ప్రవేశ పెట్టిన ఎన్నో పథకాలు సంక్షేమం అన్న పదానికి భాష్యం చెప్పాయన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టడం అప్పట్లో ఒక చరిత్రన్నారు. ఆ పథకం దేశవ్యాప్తంగా ఆహారభద్రత చట్టం రూపకల్పనకు దారితీసిందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు, పేదలకు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు, తెలుగు గ్రామీణ క్రాంతి పథం వంటి పథకాలు, వివిధ రకాల పేర్లతో నేటికీ చలామణి అవుతూనే ఉన్నాయన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్, కలలకు రెక్కలు వంటి అన్ని వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ఉండే పథకాలను తీసువచ్చారన్నారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వివిధ నాయకులు, రాజమండ్రి పార్లమెంట్ వివిధ కమిటీల నాయకులు, నగర కమిటీల నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అక్క తమ్ముళ్లు ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజవొమ్మంగి మండలం జడ్డంగి లో ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేశాకే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేరువయ్యాయని,పింఛన్లు,హౌసింగ్, విద్య, వైద్యం, బియ్యం పథకం ఇలా ఎన్నో పథకాలు, సంస్కరణలు చెప్పట్టింది తెలుగుదేశం.ఎన్టీఆర్ సంస్కరణలు, సంక్షేమ పాలన తర్వాత అధికారం చేపట్టిన చంద్రబాబు విజన్ తో మరింత సంక్షేమం అందించడమే కాకుండా, టెక్నాలజీ తో అభివృద్ధిని పరుగులు తీయించి,ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు. జగన్ ప్రభుత్వంలో అరాచకాలు, హత్యలు, దోపిడీలు, అన్యాయం, దౌర్జన్యాలతో పరిపాలన చేసారు. సైకో జగన్ని ఇంటికి పంపే తరుణం ఆసన్నమయింది. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం సైకిల్ గుర్తుపై ఓటేసి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేసుకుందాం. సుపరిపాలన, మరింత సంక్షేమం అభివృద్ధి ప్రతీ కుటుంబానికి అందిద్దాం. కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం విజయదుం దుభి మోగించాలన్నారు. అనంతరం స్వీట్లు పంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి అక్కడున్న 50మందికి రోగులకు రొట్టెలు, ఫ్రూట్ లు పంచారు. జడ్డంగి మెయిన్ రోడ్ లో 100మంది ప్రయాణీకులకు,వ్యాపారులకు పాదచారులకు స్వీట్లు పంచారు.



ఈ కార్యక్రమంలో గణజాల తాతారావ్, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, పి హెచ్ సి మాజీ చైర్మన్ మరియు మండల మాజీ ప్రధానకార్యదర్శి వాసంశెట్టి గంగాధర్,మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, చెక్కా పండుబాబు, చవలా కుమార్,రేలంగి శ్రీను, గణజాల మల్లిఖార్జున,తాళాబత్తుల రాంబాబు, సాగిన చిన్నమ్ములు,గురుజు దుర్గాప్రసాద్,చింతల కరుణానిధి,గణజాల వరహాలమ్మ, కోసూరి చక్రమ్మ, కోసూరి లోవవీరవెంకట రెడ్డి,గణజాల నాగుబాబు,గూడెం చెల్లారావు, గణజాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో భారీ బైక్ ర్యాలీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
ఏప్రిల్ 17న శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ రామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఈనెల 17న పుష్కర్ ఘాట్ వద్ద భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడానికి సంకల్పించింది. ఈ భారీ బైక్ ర్యాలీ పోస్టర్ పుష్కరాల రేవు వద్ద ఉన్న పెద్ద ఆంజనేయస్వామి గుడిలో శ్రీరామ ఉత్సవ సమితి అధ్యక్షులు దినేష్ వైష్ణవ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. శ్రీరామ ఉత్సవసమితి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నాము అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా హిందువులందరూ ఈ భారీ బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. హిందువుల ఐక్యతే జాతి శ్రేయస్సుకు బలమని ఆయన అన్నారు. ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీరామ ఉత్సవ సమితి కార్యకర్తలు,కర్రీ శ్రీనివాస్, యానాపు యేసు, సంజయ్,అమ్మ ఒడి బ్రదర్స్,ఆకుల చిరంజీవి రావు,సత్య,పిడపర్తి శ్రీనివాస్,గణేష్,సాయి, పోచమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ మరియు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో విభాగాలపై సిఎస్ సమీక్ష



**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజువమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**
రాష్ట్రంలో ఎక్సైజ్ మరియు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో విభాగాలపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సి ఎస్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని, మత్తు పదార్థాల అక్రమ రవాణా నియంత్రించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు సిఇఒ కోటేశ్వరరావు, ఎక్సైజ్ కమీషనర్ వివేక్ యాదవ్, అదనపు కమీషనర్ దేవ కుమార్,ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవ రావు, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో కమీషనర్ యం.రవి ప్రకాశ్ పాల్గొన్నారు. జిల్లాలోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత,ఎస్పి తుహిన్ సిన్హా, ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ శాఖల అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనముగా గుడ్ ఫ్రైడే ఆరాధన



**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**
ఏ స్ ర్ జిల్లా రాజవొమ్మంగి లైట్ హౌస్ ఇ బి సి చర్చ్ లో ఘనంగా "గుడ్ ఫ్రైడే ఆరాధన" బిషప్ ఎం. చంటిబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శుభ శుక్రవారం సిలువ ధ్యానం ఆరాధన లో రాజవొమ్మంగి,బొరుకుపల్లి, వయ్యేడు గ్రామాలనుండి అనేకమంది భక్తులు ఉపవాసం తో వచ్చి యేసుక్రీస్తు సిలువ లో పలికిన ఏడు మాటలు జ్యాపకము చూసుకొని, దేవుని ప్రేమ తెలుసుకొనిరి. యవ్వనస్థులు చక్కని సిలువ ధ్యాన పాటలు పాడుచు వచ్చిన భక్తులను ఆకర్షంచిరి. రంపచోడవరం పాస్టర్స్ ఫెలోషిప్ రిజనల్ ప్రెసిడెంట్ బ్రదర్ బి. ప్రేమ భూషణం మాట్లాడుతూ "సిలువను గూర్చిన వార్త నశించుచున్నవారికి వెర్రితనము గాని, రక్షించబడుచున్న మనకు దేవుని శక్తి" అని మాట్లాడారు. బిషప్ ఎం చంటిబాబు మాట్లాడుతూ యేసుక్రీస్తు పునరుతన నిద్దేశించి 30 మార్చి శనివారం ఏర్పాటు చేసి రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం లో అందరూ పాల్గొవాలని పిలుపు నిచ్చిరి. అనేక మంది భక్తులు యేసుక్రీస్తు సిలువ శ్రమ అభివర్ణించారు.

## ప్రభుత్వ కార్యాలయంలో మహిళా న్యాయవాదికి భద్రత లేకపోవటం బాధాకరం

**- ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
అనంతపురం న్యాయవాది కే. లక్ష్మి జరిగిన దాడిని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) తీవ్రంగా ఖండిస్తున్నాము అని సంకు,ఎం వి రాజారామ్,మేడా శ్రీనివాస్,అవధానుల హరి అన్నారు.వారు మాట్లాడుతూ అనంతపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అమానుషంగా దాడి చేసి గాయపరచిన టి. సోమశేఖర్ రెడ్డి,వడ్డే భానుమూర్తి లపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని ఆలా గౌరవ అధ్యక్షులు ఎస్.ఆర్ సంకు, అధ్యక్షులు ఎం.వి రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, సెక్రటరీ అవధానుల హరి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ కార్యాలయంలో ఒక మహిళా న్యాయవాదికి భద్రత లేకపోవటం బాధాకరం దాడి చేసిన దుండుగులు పై నాన్ బెయిలబుల్ సెక్షన్స్ నమోదు చేసి రిమాండ్ కు తరలించాలి. న్యాయవాదులుపై జరుగుతున్న దాడులు,అఘాయిత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన రీతిలో స్పందించక పోవటమే దాడులకు కారణంగా భావించాలి.అనేక పర్యాయాలు సీనియర్ న్యాయవాదులు ఎస్. ఆర్ సంకు, ఎం వి రాజారామ్ నేత్రుత్వంలో న్యాయవాదుల భద్రత పైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పలు సూచనలతోఒక ప్రత్యేక నివేదికను సమర్పించినా ఏ విధమైన కదలికలు లేకపోవటమే ఈ తరహా దాడులకు కారణం. రాజకీయ నాయకులకు, సమాజానికి ఏవిధమైన నష్టం ఏర్పడినా ప్రజల పక్షాన అండగా నిలిచేది న్యాయవాదులు మాత్రమే నని పాలకులు మరిచిపోతున్నారు. అలాంటిది న్యాయవాదులపై జరుగుతున్న హత్యలు,దాడులు పట్ల పాలకులు స్పందించక పోవటం చట్ట విరుద్ధం అని వారు తెలిపారు.న్యాయవాది కే.లక్ష్మి పై జరిగిన దాడి పట్ల ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వారు తక్షణమే స్పందించి దుండుగులుపై కఠిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రభుత్వానికి లేఖ వ్రాయాలని వారు కోరారు.



# శివగామి లెవెల్ వేరబ్బా...



సీనియర్ నటి రమ్య కృష్ణ ఏజ్ పెరుగుతున్నా కొద్దీ మరీ యంగ్ గా మారిపోతోంది. శివగామీ లేటెస్ట్ లుక్ చూస్తే మాత్రం అందరూ నోరెళ్ల బెట్టాల్సిందే. రానురాను మరింత యంగ్ గా మారిపోతోంది టాలీవుడ్ సీనియర్ నటి రమ్యకృష్ణన్ . ఐదు పదుల వయస్సు దాటినా చెక్కుచెదరని అందంతో ఆకట్టుకుంటోంది.

ప్రస్తుతం కెరీర్ లో రమ్య కృష్ణ సెకండ్ ఇన్నింగ్స్ విజయవంతంగా కొనసాగిస్తోంది. ప్రభాస్ 'బాహుబలి వంటి భారీ చిత్రాల్లో నటించిన తర్వాత మరింత క్రేజ్ పెరిగింది. తెలుగు, తమిళంలో రమ్య కృష్ణ స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రలో నటిస్తూ తన అభిమానులు, ఆడియెన్స్ ను అలరిస్తోంది. విభిన్న రోల్స్ తో ఆకట్టుకుటోంది.

చివరిగా 'లైగర్', 'రంగమార్తాండ', 'జైలర్', 'గుంటూరుకారం' వంటి చిత్రాలతో అలరించింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో వెండితెరపై ఇలా తెగ సందడి చేస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ షాకిస్తోంది. తాజాగా చీరకట్టు లో మెరిసింది. మెరిసిపోతున్న చర్మ సౌందర్యంతోనూ, యంగ్ లుక్ తోనూ ఆకట్టుకుంది. ప్రకాశవంతమైన అందంతో చూపుతిప్పుకోకుండా చేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీఫుల్ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

సినీ వాయిస్ CINEMA

## 'శ్రీరంగనీతులు' ట్రైలర్




సుహాస్, కార్తీక్‌రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'శ్రీరంగ నీతులు'. ఈ సినిమాకు ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా ఈ చిత్రం నుంచి చిత్రబృందం ట్రైలర్ విడుదల చేసింది. 'త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని తెలిపింది.

## ఏప్రిల్ 12న 'డియర్' విడుదల



జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ 'డియర్' ఆంధ్ర రైట్స్ కొనుగులు చేసిన అన్నపూర్ణ స్టూడియోస్, తెలంగాణ రైట్స్ సొంతం చేసుకున్న ఏషియన్ సినిమాస్- ఏప్రిల్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ జివి ప్రకాష్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది. ఈ సినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. హ్యూజ్ థియేట్రికల్ చైన్ బిజినెస్లు ఉన్న ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ సంస్థల బ్యాకింగ్ తో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో చాలా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించారు, ఇటీవలి చార్ట్‌బస్టర్ పాట "మాస్టారు మాస్టారు" ఇప్పటికీ చార్టులలో కొనసాగుతోంది. తమిళంలో విడుదలైన రెండు పాటలు చార్ట్‌లలో ఆదరగొడుతున్నాయి. త్వరలో తెలుగులో కూడా విడుదల కానున్నాయి



అనసూయ

## జనసేనలో చేరతానని నేను చెప్పలేదు.. కానీ..

యాంకర్ అనసూయ త్వరలో రాజకీయాల్లోకి రానున్నారని, జనసేన పార్టీలో చేరనున్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వీటిపై ఆమె తాజాగా స్పందించారు."నేను తుమ్మినా, దగ్గినా కాంట్రవర్సీ చేస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రాజకీయాల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చానంతే. నాయకుడు నచ్చి, అతడి అజెండా నచ్చితే తప్పకుండా ప్రోత్సహిస్తానని చెప్పా. అంతేకానీ, పార్టీలో చేరతానని లేదా ప్రచారం చేస్తానని చెప్పలేదు. 'జనసేన' పార్టీ అజెండా నాకెంతో నచ్చింది" అని స్పష్టతనిచ్చారు. 'రజాకార్'లో యాక్ట్ చేయడం గురించి మాట్లాడుతూ.. "పాత్ర నచ్చితే తప్పకుండా ఏ చిత్రంలోనైనా నటిస్తా. 'రజాకర్' అనేది మన చరిత్ర. అలాంటి మూవీలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా" అని అన్నారు.

---

క్రీడా వాయిస్

## ఎన్ఓసి కోరిన విహారి



విశాఖపట్నం: ఆంధ్ర క్రికెటర్ హనుమ విహారి తాజాగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఎసిఎ) నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్ఓసి)కి దరఖాస్తు చేసుకున్నాడు. గురువారం విహారికి ఎసిఎ షోకాజ్ నోటీస్ జారీ చేసిన నేపథ్యంలో విహారి తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రంజీట్రోఫీ మధ్యలో అర్ధాంతరంగా కెప్టెన్సీ పదవినుంచి తొలగించడంపై అప్పుడే ఎసిఎకు విహారి లేఖ రాశాడని తెలిసింది. దానికి సమాధానంగా ఎసిఎ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఆ లేఖపై చర్చ నడిచినట్లు.. దానిపై అప్పుడే వివరణ కూడా ఇచ్చినట్లు ఎసిఎ వాదన. కానీ సోషల్ మీడియా వేదికగా విహారి రంజీట్రోఫీ సీజన్ ముగిసిన తర్వాత సమస్యను మరింత జఠిలం చేసేలా ప్రకటనలు చేశారని, ఇది సరైన చర్య కాదని ఎసిఎ ఇటీవల విహారికి షోకాజ్ నోటీసు జారీచేసింది. ఇక 2023-24 రంజీ సీజన్‌కు ముందు విహారి ఆంధ్ర నుంచి మధ్యప్రదేశ్ తరఫున ఆడాలనే ఉద్దేశ్యంతో ఎన్ఓసికి దరఖాస్తు చేసుకున్నా.. ఎసిఎ అనుమతించలేదని తెలిసింది.

## ఫైనల్‌కు బొప్పన్న జోడి

### మియామీ ఓపెన్ టెన్నిస్ టోర్నీ



న్యూయార్క్: మియామీ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ ఫైనల్లోకి రోహన్ బొప్పన్న జంట దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీస్‌లో బప్పన్నాఎబ్డెన్ జంట 6-1, 6-3తో 4వ సీడ్ ఎం.గానోలర్స్(స్పెయిన్)-జెలాలోస్(అర్జెంటీనా) జంటను చిత్తుచేశారు. వరుససెట్లలో ప్రత్యర్థులను చిత్తుచేసి ఫైనల్లోకి దూసుకెళ్లిన వీరు 2వ సీడ్ అమెరికాకు చెందిన క్రాజిసెక్-క్రొయేషియాకు చెందిన డోడిగ్‌లతో టైటిల్‌కై తలపడనున్నారు. బొప్పన్న జోడీ 2 ఏస్‌లను సంధించగా.. మొదటి సర్వీసులను 91శాతం నిలబెట్టుకొన్నారు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను నెగ్గి అద్భుత ఫామ్‌లో ఉన్న ఇండో-ఆస్ట్రేలియన్ జంట ప్రపంచ ర్యాంకింగ్స్‌లోనూ 2వ స్థానంలో ఉన్నారు. ఈ టోర్నమెంట్‌లో వీరు టాప్‌సీడ్‌గా బరిలోకి దిగారు. మరో సెమీస్‌లో క్రాజిసెక్-డోడిగ్ 7-6(7-1), 7-6(7-4)తో రోజర్(ఫ్రాన్స్)-మెలో(బ్రెజిల్)లను ఓడించి ఫైనల్‌కు చేరారు. ఇక పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్, స్పెయిన్‌కు చెందిన అల్కరాజ్ పోరాటం ముగిసింది. క్వార్టర్‌ఫైనల్లో అల్కరాజ్ 2-6, 4-6తో 11వ సీడ్, బల్గేరియాకు చెందిన డిమిట్రోవ్ చేతిలో అనూహ్యంగా పరాజయాన్ని చవిచూశాడు. సెమీస్‌లో మెద్వదెవ్‌తో సిన్నర్, డిమిట్రోవ్‌తో జ్వెరేవ్ తలపడనున్నారు. ఇక మహిళల సింగిల్స్‌లో టైటిల్‌పోరు 4వ సీడ్ రైబకినా(కజకిస్తాన్), కాలిన్స్(అమెరికా) మధ్య జరగనుంది.

# చిత్తుగా ఓడిన బెంగుళూరు

కోల్‌కతా చేతిలో బెంగళూరు చిత్తుగా ఓడింది. సొంత మైదానంలో 7 వికెట్ల తేడాతో బెంగళూరు ఓటమి చవిచూసింది. ఈ సీజన్ లో ఇప్పటివరకూ జరిగిన అన్ని మ్యాచ్ లలో సొంత వేదిక జట్లే నెగ్గాయి. కానీ ఐపీఎల్ సీజన్ 17లో తొలిసారిగా ప్రత్యర్థి జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. విరాట్ కోహ్లీ 83 పరుగులతో రాణించడంతో 182 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని కోల్‌కతా 3 వికెట్లు కోల్పోయి 16.5 ఓవర్లలోనే ఛేదించింది. కోల్‌కతాకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (83 నాటౌట్‌బీ 59 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. కామెరూన్ గ్రీన్ (33), మాక్స్‌వెల్ (28), దినేశ్ కార్తీక్ (20) రాణించారు. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా, రస్సెల్ చెరో 2, నరైన్ ఒక వికెట్ తీశారు. అనంతరం 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కత్తా 19 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. వెంకటేష్ అయ్యర్ 50, సునీల్ నరైన్ 47, అయ్యర్ 39, సాల్ట్ 30 పరుగులతో రాణించారు.

కోహ్లీ కడదాక నిలిచి..

మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో ఫోర్‌తో కోహ్లీ పరుగుల ఖాతా తెరిచాడు. హర్షిత్ రాణా వేసిన రెండో ఓవర్‌లో బెంగళూరుకు షాక్ తగిలింది. కెప్టెన్ డు ప్లెసిస్ 8 పరుగులు చేసి అవుటయ్యాడు. మిచెల్ స్టార్క్‌కు క్యాచ్ ఇచ్చి డుప్లెసిస్ పెవిలియన్ బాట పట్టాడుమిచెల్ స్టార్క్ వేసిన మూడో ఓవర్‌లో బెంగళూరు వరుస బౌండరీలు కొట్టింది. కోహ్లీ ఒక సిక్స్, ఫోర్ కొట్టగా.. కామెరూన్ గ్రీన్ బౌండరీ బాదాడు. పవర్ ప్లే పూర్తి.. బెంగళూరు 61 పరుగులు చేసింది. సునీల్ నరైన్ వేసిన ఆరో ఓవర్‌లో 15 పరుగులు వచ్చాయి. చివరి మూడు బంతుల్లో గ్రీన్ 4,4,6 కొట్టాడు. తర్వాత బెంగళూరుకు మరో షాక్ తగిలింది. రస్సెల్ బౌలింగ్‌లో కామెరూన్ గ్రీన్ 33 పరుగులు చేసి ఔటయ్యాడు. పది ఓవర్‌లు ముగిసే సరికి రెండు వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. కోహ్లీ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. హర్షిత్ రాణా వేసిన 14వ ఓవర్‌లో మాక్స్‌వెల్ సిక్స్, ఫోర్ కొట్టాడు. తర్వాత నరైన్ బౌలింగ్‌లో మాక్స్‌వెల్ 28 పరుగులు చేసి ఔటయ్యాడు. రస్సెల్ బౌలింగ్‌లో రజత్ పటీదార్



3 పరుగులు చేసి ఔటయ్యాడు. బెంగళూరు బ్యాటర్ అనుజ్ రావత్‌ను హర్షిత్ రాణా అవుటయ్యాడు. 18 ఓవర్లకు బెంగళూరు 5 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. రస్సెల్ బౌలింగ్‌లో దినేశ్ కార్తీక్ రెండు సిక్స్‌లు కొట్టాడు. ఆఖరి బంతికి దినేశ్ కార్తీక్ రనౌట్ కావడంతో బెంగళూరు 6 వికెట్ల నష్టానికి బెంగళూరు 182 పరుగులు చేసింది.

---

# విరాట్ కోహ్లీ దూకుడు..

### కోల్‌కతా ముందు భారీ లక్ష్యం

ఐపిఎల్ 2024 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ దూకుడుగా ఆడారు. టాపార్డర్, మిడిలార్డర్ విఫలమైన వేళ ఒంటరి పోరుతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు భారీ స్కోర్‌ను అందించారు. కోల్‌కతా ముందు 183 పరుగుల లక్ష్యాన్ని ఉంచారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి ఆరంభంలోనే షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే హర్షిత్ రాణా బౌలింగ్‌లో డుప్లెసిస్ (6 బంతుల్లో 8పరుగులు) ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కామెరూన్ గ్రీన్ (21బంతుల్లో 33పరుగులు) కాసేపు నిలకడగా ఆడాడు. కానీ 9వ ఓవర్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఇక మిడిలార్డర్ పూర్తిగా విఫలమయ్యింది. గ్లెన్ మ్యాక్స్‌వెల్ (19బంతుల్లో 28) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయాడు. రజత్ పాటిదార్ (3), అనుజ్ రావత్ (3) ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. చివర్లో దినేశ్ కార్తీక్



(8బంతుల్లో 20పరుగులు) దూకుడుగా మొదలుపెట్టినప్పటికీ.. ఆఖరి బంతికి రనౌట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ (59బంతుల్లో 83పరుగులు) ఒక్కడే మొదట్నుంచి చెలరేగి ఆడాడు. ఫలితంగా ఆరు వికెట్ల నష్టానికి ఆర్సీబీ 182 పరుగులు చేసింది. కోల్‌కతా ముందు 183 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా, ఆండ్ర్యూ రస్సెల్ చెరో 2 వికెట్లు తీశారు. సునీల్ నరైన్‌కు ఒక వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (నాటౌట్) 83, డుప్లెసిస్ (సి)స్టార్క్ (బి)హర్షిత్ రాణా 8, గ్రీన్ (బి)రస్సెల్ 33, మ్యాక్స్‌వెల్ (సి)రింకు సింగ్ (బి)నరైన్ 28, రజత్ పటీధర్ (సి)రింకు సింగ్ (బి)రస్సెల్ 3, అనుజ్ రావత్ (సి)సాల్ట్ (బి)హర్షిత్ రాణా 3, దినేశ్ కార్తీక్ (రనౌట్) సాల్ట్ 20, అదనం 4. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 182పరుగులు.

వికెట్ల పతనం: 1/17, 2/82, 3/124, 4/144, 5/151, 6/182

బౌలింగ్: స్టార్క్ 4-0-47-0, హర్షిత్ రాణా 4-0-39-2, అనుకుల్ రారు 2-0-6-0, సునీల్ నరైన్ 4-0-40-1, ఆండీ రస్సెల్ 4-0-29-2, వరణ్ చక్రవర్తి 2-0-20-0.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com